www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

31 YEARS ANNIVERSARY



**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com



సంపుటి : 31 సంచిక : 342 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Thursday, March,26, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00




# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై..!

- నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల - పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు - ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి

జగిత్యాల: కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్దంగా లేరు. ఈ క్రమంలో రాజీనామా పై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోం దని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగా ణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైన ట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనా మా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అను చరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించా రు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకం లోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించుకోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దె నెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు.



తెలుగు రాష్ట్రాల్లో ఉగ్ర లింకులు..

## హైదరాబాద్‌లో యువతి అరెస్టు..

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఉగ్ర లింకులు కలకలం రేపుతున్నాయి. ఇప్పటికే విజయవాడలో ముగ్గురు యువకులను అరెస్టు చేయగా.. తాజాగా వారిని ఉగ్రవాదం వైపు ప్రోత్సహించిన హైదరాబాద్‌కు చెందిన యువతిని కూడా అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ చంచల్‌గూడకు చెందిన సయిదా బేగంను కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం విచారణ నిమిత్తం ఆమెను విజయవాడకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విదేశీ హ్యాండ్లర్ అల్ హకీమ్ షుకూర్ సూచనలతో సయిదా బేగం పని చేస్తుంది. ఈ క్రమంలోనే విజయవాడకు చెందిన సోహైల్ బెగ్, షరీఫ్, డానిష్ యువకులను తీవ్రవాద సంస్థల వైపు మళ్లించడంలో ఆమె కీలక పాత్ర పోషించిందని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా, ఈ కేసుకు సంబంధించి హైదరాబాద్ మల్లేపల్లి ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.



సోనియా గాంధీకి..

## అస్వస్థత

### ఆస్పత్రిలో చేరిక..!

ఢిల్లీ,: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను నిన్న సాయంత్రం ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రి లో చేర్పించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడ గా ఉందని,వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు..

## అందిస్తాం..

### అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేస్తాం..

- స్వాధీనం చేసుకోని ఇళ్లకు కొత్తవారికి కేటాయిస్తాం
- ఇందిరమ్మ ఇళ్లపై అసెంబ్లీలో చర్చలో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,మార్చి25 :** గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చే పట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. శాసనసభలో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లకు అనుమతులుఇచ్చిందనిచెప్పారు. అయితే,ఆఇళ్లలో అనేక పనులు పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు.

## పెట్రోల్ కష్టాలు..!



హైదరాబాద్: పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా పెట్రోల్, డీజిల్ దొరకదన్న భయంతో తెలంగాణ వ్యాప్తంగా పెట్రోల్ బంకుల దగ్గర వాహనదారులు క్యూలు కట్టారు. చాలా బంకుల్లో నో స్టాక్ బోర్డు దర్శనమిస్తుండటంతో ఈ భయం వాహనదారుల్లో మరింత పెరిగింది. దీంతో పెట్రోల, డీజిల్ కోసం ఎక్కడ చూసినా బంకుల దగ్గర కిలోమీటర్లు మేర క్యూలు కనబడుతున్నాయి. బుధవారం( మార్చి 25) హైదరాబాద్ సిటీలో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఇదే పరిస్థితి.



స్కాంగ్రెస్ నాయకులారా..రండి..

## చూసుకుందాం..

### ఫార్ములా ఈ రేసు కేసుపై కేటీఆర్ సవాలు..

హైదరాబాద్,: ఫార్ములా ఈ రేసు కేసు పేరిట రాష్ట్ర ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ల నాలుగు నెలలైందని.. ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలు, యంత్రాంగం అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో ఉన్నా.. బ్యాంక్ ద్వారా అధికారికంగా నిధులు బదిలీ చేసిన ఫార్ములా–ఈ అంశం మీద మాత్రమే కేసు పెట్టగలిగారని తెలిపారు. ఈ ఏసీబీ ఛార్జ్‌షీట్ రేవంత్ ప్రభు త్వం ఎంత నిస్పృహలో ఉందో చూపించడమే కాకుండా, మాహయాంలో జరిగిన మచ్చలేని పాలనకు సర్టిఫికేట్ లాంటిదని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి నిబం ధనలు ఉల్లంఘించలేదని ఈ ఛార్జ్‌షీట్ ద్వారా స్పష్టం అవుతోందని కేటీఆర్ తెలిపారు. కేవలం అభివృద్దే లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ప్రభుత్వాన్ని నడిపా మని స్పష్టం చేశారు.



ఇరాన్‌తో యుద్ధానికి తెరపడే..

## సమయం

### 15 సూత్రాల శాంతి ప్రణాళికను పంపిన అమెరికా...

వాషింగ్టన్: ఇరాన్‌తో నెల రోజులుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా కీలక ముందడుగు వేసింది. యుద్ధాన్ని నిలిపివేసి, అణు కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు 15 సూత్రాలతో కూడిన ఒక వి స్తృత ప్రణాళికను ఇరాన్‌కు పంపింది. మరోవైపు, ఒక ఒప్పందం కుదుర్చుకోవ డానికి ఇరాన్ సిద్ధంగా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యా నించడం ప్రాధాన్యం సంతరించుకుంది. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఈ ప్రతిపాదనలను పాకిస్థాన్, టర్కీ, ఈజిప్ట్ వంటి మధ్యవ ర్తుల ద్వారా ఇరా న్‌కు చేరవేశారు. ఈ ప్రణాళిక ప్రకారం ఇరాన్ తన మూడు ప్రధాన అణు కేం ద్రాలైన నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలను పూర్తిగా మూసి వేయాలి. యురేనియం శుద్ధిని నిలిపివేసి, ఇప్పటివరకు శుద్ధి చేసిన అణు ఇంధనాన్ని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ కు అప్పగించాలి. బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాన్ని కూడా నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేసింది.



## ఉక్రెయిన్ ఉక్కిరిబిక్కిరి..!

### 1000 డ్రోన్లతో విరుచుకుపడ్డ రష్యా

కీవ్:ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో అటాక్ చేసింది రష్యా. సుమారు వెయ్యి డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడింది. ఇటీవల కాలంలో రష్యా చేసిన అతిపెద్ద దాడి ఇదే. గడిచిన 24 గంటల్లో సుమారు వెయ్యి డ్రోన్లతో రష్యా అటాక్ చేసినట్లు ఉక్రెయిన్ మిలిటరీ పేర్కొన్నది. పగటిపూటే దాదాపు 550 డ్రోన్లను ఫైర్ చేసినట్లు ఉక్రెయిన్ ఆరోపించింది. ఈ దాడుల వల్ల సుమారు 40 మంది గాయపడ్డారు. దీంట్లో అయిదుగురు చిన్నారులు ఉన్నట్లు అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. సిటీ సెంటర్లు, రెసిడెన్షియల్ బిల్డింగ్‌లను రష్యా టార్గెట్ చేసినట్లు ఉక్రెయిన్ చెప్పింది. పశ్చిమ నగరం లివివ్‌పై భీకరంగా డ్రోన్ల దాడి జరిగింది.




# అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**- దోమడుగులో 79 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**

**- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

జిన్నారం, మార్చి 25,(ప్రజాదర్బార్): అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని దోమడుగు వార్డులో హెట్రో డ్రగ్స్ పరిశ్రమ సౌజన్యంతో 79 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, రక్షిత మంచినీటి పైపులైన్ల నిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మడిదల మున్సిపల్ అభివృద్ధి కోసం ఇప్పటికే 15 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి అని తెలిపారు. అతి త్వరలో ఇందుకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.గ్రామాల అభివృద్ధికి పరిశ్రమల యాజమాన్యాలు సంపూర్ణ సహకారం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ అభివృద్ధి



కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్యా గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, హెట్రో డ్రగ్స్ పరిశ్రమ ప్రతినిధులు సుధాకర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, దోమడుగు కౌన్సిలర్ రాజశేఖర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికలపై మొండి వైఖరి వీడాలి : పోసనబోయినహుస్సేన్

హుజూర్నగర్ మార్చి 25 ప్రజా దర్బార్ హుజూర్నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎంపీ ఓ లావణ్య కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన. హుస్సేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలపై కేంద్ర ప్రభుత్వం నిరంతరం దాడులు కొనసాగిస్తున్నదని విమర్శించారు.గ్రామీణ పేదల ప్రాణాధారమైన ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే కుట్రలు జరుగుతున్నాయని, నిధులు తగ్గించడం, పనిదినాలు కోత పెట్టడం రెండుసార్లు ఫోటో తీయడం ద్వారా పని ప్రదేశంలో సిగ్నల్ లేక పని చేసిన మార్చరు పడే పరిస్థితి లేదు ద్వారా కార్మికులను తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని అన్నారు. ఇది పేదల జీవనోపాధిని పూర్తిగా కుదించే చర్య అని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాల్సిన బదులు కుదించడం అన్యాయం అని మండిపడ్డారు. పట్టణ పేదలకు వెంటనే ఉపాధి హామీ పనులు కల్పించాలి, వి బి జి రాంజీ బిల్లులు రద్దు చేయాలి, యధావిధిగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి లేబర్ కోడ్స్ రద్దు చేయాలి, విద్యుత్ సంస్కరణల చట్టం రద్దు చేయాలి, రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు హామీ ఇవ్వాలి, పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టి ఇవ్వాలి, విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి, పెండింగ్ త్రాగు సాగు నీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్




చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ పనిదినాలను కనీసం 200 రోజులకు పెంచాలని, రోజువారీ వేతనాలను 600కు పెంచి జీవనానికి సరిపడే విధంగా చెల్లించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కార్మికుల హక్కులను కాపాడకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వానికి ప్రస్తుతం దేశంలో పెరుగుతున్న ధరల భారంతో పేదలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం మరింత బలంగా అమలు చేయాల్సిన అవసరం పేదల సమస్యలను పట్టించుకోకుండా కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు షేక్ . సైదా మేగడ .రాములు నెట్టెం. వెంకటేశ్వర్లు బండి. గోపి సేలం. బుచ్చిబాబు పోలె బోయిన. బాల సైదులు తేలూరి. శీను రమేష్. సైదులు. సీతారాములు పాల్గొన్నారు

# గొర్రెల కాపరుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



యాదాద్రి బీబీనగర్ ప్రజాదర్బార్ మార్చి 25 : తెలంగాణ రాష్ట్ర గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని గొర్రెల కాపరుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని బిఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావుని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గొర్రెల కాపరుల సంక్షేమ సంఘ అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, ఉపాధ్యక్షులు గుండెబోయిన అయోధ్య యాదవ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వేలాది కుటుంబాలు గొర్రెల పెంపకాన్ని ప్రధాన జీవన ఆధారంగా కొనసాగిస్తూ జీవసాగిస్తున్నయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గొర్రెల పెంపకం ఒక ముఖ్యమైన వృత్తిగా కొనసాగుతుందని ప్రస్తుతం గొర్రెల కాపర్లు అనేక ఆర్థిక, ఆరోగ్య మరియు మౌలిక సదుపాయాల సమస్యలను ఎదుర్కొంటున్నారని, గొర్రెల కాపరులకు ఏ కారణం వల్ల గొర్రెలు చనిపోయిన బీమా ఇన్సూరెన్స్ పాలసీ అమలు చేయాలని, రాష్ట్రంలో ప్రతి రెండు మండలాలకు ఒక గొర్రెల మార్కెట్ యార్డ్ ను ఏర్పాటు చేసి, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు అనుబంధంగా పనిచేసేలా వాటి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, యాదవులు ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పదివేల కోట్ల నిధులను కేటాయించాలని, రాష్ట్రంలో పశుసంవర్ధక సేవలను బలోపేతం చేయడానికి గ్రామీణ ప్రాంతాల్లో వెటర్నరీ సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి అవసరమైన సిబ్బందిని నియమించే విధంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ లో ప్రస్తావించి ప్రభుత్వం స్పందించే విధంగా చర్యలు తీసుకోవాలని శాసనసభలో ప్రస్తావించి, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావును కోరడం జరిగిందని అన్నారు.గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దేశబోయిన సూర్యనారాయణ యాదవ్, ఉపాధ్యక్షులు జల్లి నర్సింహులు కురుమ, ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ, దేశబోయిన నర్సింహా, కోమల్ల కుమార్, జిల్లా యాదవ సంఘం నాయకులు నక్కల చిరంజీవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల మధ్య కలపత్రాల విడుదల

**- ఎమ్మెల్యే నేనవాత్ బాలు నాయక్ పిలుపు, గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసింది-**

**గోడుకొండ్లలో ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కలపత్రాల ఆవిష్కరణ**

చింతపల్లి, మార్చి 25 (ప్రజాదర్బార్): గోడుకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించనున్న వేడుకలకు సంబంధించిన కలపత్రాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనవాత్ బాలు నాయక్ తమ చేతులమీదుగా విడుదల చేయడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాలలో సాంప్రదాయ పండుగలను ఘనంగా నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మికత పెంపొందడమే కాకుండా సమాజంలో ఐక్యత కూడా బలపడుతుందని తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ మాట్లాడుతూ, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి, యువతలో సంస్కృతి పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ అల్వాల జంగయ్య గౌడ్, ప్రముఖులు మాస భాస్కర్, మద్దెల కృష్ణ పాల్గొని కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. ధర్మకర్తలుగా ఇడుకుల రాము, సూరిగి వెంకటయ్య, కదారి జంగయ్య,



గ్యారా యాదయ్య, పడకంటి శివ హాజరై ఏర్పాట్లపై చర్చించారు. ఇంకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోడుకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడమే కాకుండా, రాబోయే కళ్యాణ మహోత్సవానికి ఉత్సాహాన్ని నింపింది. శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో ఈ వేడుకలు ఘనవిజయం సాధించాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు..! - తెలంగాణ గురుకుల పరీక్ష మే 3న

రామారెడ్డి , మార్చి 25, ( ప్రజాదర్బార్ ): తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ, 2026-27 విద్యాసంవత్సరానికి 93 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఇంటర్ మొదటి సంవత్స రం ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోందని ఎంఈఓ ఆనంద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఇంగ్లీషు మాధ్యమంలో గణిత భౌతిక రసాయన (ఎంపిసి), జీవ భౌతిక రసాయన (బిపిసి), వాణిజ్య ఆర్థిక సివిల్స్ (సిఇసి) విభాగాలు అందుబాటులో ఉన్నాయి.మార్చి 2026లో పదవ తరగతి పరీక్ష రాసిన కేజీబివి బాలికలు ఆన్లైన్ ద్వారా దరఖా స్తు చేయాలి. ప్రత్యేకంగా కామారెడ్డి, రామారెడ్డి జిల్లాల్లోని కేజీబివి బాలికలకు ఈ అవకాశం లభిస్తుంది.ప్రధాన తేదీలు:దరఖాస్తు ప్రారంభం: మార్చి 16 చివరి తేదీ: ఏప్రిల్ 15 పరీక్ష: మే 3 రుసుము: రూ. 200 జిల్లాలో గ్రామీణ మండలా ల్లో 4-5 కేజీబివి సంస్థలు ఉన్నాయి. రామారెడ్డి జిల్లాలో పలు మండలాల్లో ఈ విద్యాలయాలు బాలికల ఉచిత విద్యకు కృషి చేస్తున్నాయి. ఈ జిల్లాల పదవ తరగతి పూర్తి చేసిన బాలికలు త్వరగా దరఖాస్తు చేసుకోవాలి. ప్రవేశ పరీక్ష ప్రతిభ, మార్గదర్శకాల ప్రకారం




ఎంపిక. వివరాలు: 040-24734899, 18004252428 (కార్యదర్శి, తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ). గ్రామీణ బాలికల భవిష్యత్తుకు స్వర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సమగ్ర సవరణ

## రాజకీయ పార్టీ నేతలలతో సమన్వయ సమావేశం




ములుగు ప్రతినిధి, మార్చి 25(ప్రజాదర్బార్): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో ములుగు నియోజకవర్గంకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో 72.47 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితం గా పూర్తిచేయాలంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు, రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమ ని పేర్కొన్నారు. ఇప్పటివరకు జాబితాలను అందించని రాజకీయ పార్టీల ప్రతినిధులు తక్షణమే అందించాలని ఆదేశించారు. అలాగే ఎస్.ఐ.ఆర్. ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రాజకీయ పార్టీలు పాల్గొనాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో వెంకటేష్,ఎన్నికల విభాగం ఇంచార్జి సూపరింటెండెంట్ సలీం, డి టి నితీష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భవ్య రాముని శోభాయాత్రను ప్రజలు జయప్రదం చేయాలి



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి25: శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీరామనవమి ఉత్సవ సమితి అధ్యక్షుడు రాళ్ల బండి మహేంద్ర ఆధ్వర్యంలో ఈనెల 27న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే భవ్యరామణి శోభాయాత్రను భక్తులు ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని శ్రీరామనవమి ఉత్సవ సమితి అధ్యక్షులు రాళ్ల బండి మహేంద్ర పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..

శ్రీరామనవమి సందర్భంగా మన ఎదులాపురంలో శ్రీ గోపాలకృష్ణ మఠం నుండి భవ్య రాముని భారీ శోభాయాత్ర శుక్రవారం రోజు సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమవుతుందని అన్నారు. ఈ యొక్క శోభాయాత్రకు ఎదులాపురం పట్టణంలో చుట్టుపక్కల గ్రామాలు,




యువకులు గ్రామస్తులు పట్టణవాసులు అందరూ శోభాయాత్రకు వచ్చేసి శ్రీరాముని కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు. అదేవిధంగా ఈ ర్యాలీ హిందువుల ఐక్యత కోసం, హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించడం కోసం మనమందరం హిందువులందరూ ఏకతాటిపై వచ్చి మన ఐక్యతను చూపించడానికి ఈ ర్యాలీకి నామకరణం చేసి, ఆరోజు హిందువులంతా ఏకాంతమై ఈ ర్యాలీనీ విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో శ్రీరామనవమి ఉత్సవ సమితి నాయకులు సురేందర్, మనోజ్ పవర్, సచిన్, చాణక్య, అభియాదవ్, స్వప్నిల్, కిరణ్, సంతోష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన కొరతకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి25: జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం సంబంధిత శాఖల అధికారులు, పెట్రోల్ బంక్ డీలర్లతో నిర్వహించిన జూమ్ వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇంధన కొరత తలెత్తకుండా నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ, సరఫరా నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వినియోగదారులు అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకునే పరిస్థితి రాకుండా అవగాహన కల్పించడంతో పాటు, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. చమురు సంస్థల ప్రతినిధులతో సమన్వయం కొనసాగిస్తూ జిల్లాకు అవసరమైన ఇంధన కోటాను సకాలంలో తెప్పించుకోవాలని డీలర్లకు సూచించారు. జిల్లాలో ఎక్కడా 'స్టాక్ లేదు' అనే బోర్డులు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని, అత్యవసర సేవల వాహనాలకు ఇంధన సరఫరాలో ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ఎలాంటి సమస్యలు లేదా సందేహాల నివృత్తి కోసం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన టోల్ఫ్రీ నంబర్ 1800 425 1939ను సంప్రదించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ జూమ్ సమావేశంలో



జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి నందిని, తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, చమురు సంస్థల ప్రతినిధులు, పెట్రోల్ బంక్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Thursday, March,26, 2026

# విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు దోహదం

**-నమూనా ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం- నిర్వహించారు -విద్యార్థుల నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 25( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో, నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం సహకారంతో బుధ వారం ఐడిఓసి సమావేశపు మందిరంలో తెలంగాణ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమంలో జిల్లాలోని 22 పీఎం శ్రీ పాఠశాలల నుంచి 44 మంది విద్యార్థులు వివి ధ దేశాల ప్రతినిధులుగా పాల్గొని తమ వాణి వినిపిం చారు. మానవ హక్కులు, వాతావరణ మార్పులు, గ్లోబ ల్ వార్మింగ్ పై నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడు తూ ప్రపంచవ్యాప్తంగా సుమారు 193 దేశాలు ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలుగా ఉన్నాయని, విద్యా ర్థులకు అంతర్జా తీయ స్థాయి అవగాహన కల్పించేం దుకు ఈ కార్యక్రమం దోహదపడు తుందన్నారు. అలాగే విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దవ చ్చని, వారికి నాయకత్వ లక్షణాలు, వా దన నైపుణ్యాలు మరియు అంతర్జాతీయ సమస్య లపై అవగాహన కలుగుతుందన్నారు. ఇప్పటికే ఆయా దేశాల్లో బ్రిక్స్, జి20, జి8, వరల్డ్ ఎకనామిక్ ఫోరం, ఏషియన్ సమ్మిట్ వంటి అనేక సమావేశాలు వివిధ సందర్భాల్లో నిర్వహిస్తున్నారని, ఈ సమావేశాలు జరిగినప్పుడు విద్యార్థులు వాటి గురించి తెలుసుకో వాలన్నారు.అంతర్జాతీయ వేదికలపై ఆయా దేశాలకు ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులుగా ఈ మీటింగ్ లో పాల్గొంటున్నందున విద్యార్థులు శాంతియుతంగా, బాధ్యతతో, గౌరవంగా తమ అభిప్రాయాలను వ్యక్తప రచాలని సూచించారు. ప్రపంచ శాంతి మరియు అభివృద్ధికి ఉ పయోగపడే విధంగా చర్చలు జరపా లన్నారు. అలాగే విద్యార్థులు భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, ఇండియన్ ఫారెన్ సర్వీస్ వంటి ఉ న్నత స్థాయి సివిల్ సర్వీసుల్లో చేరి దేశం తరఫున అంత ర్జాతీయ స్థాయిలో జరిగే సమావేశాలకు ప్రాతినిధ్యం వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పాఠశాల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వ హిస్తున్నామని, జిల్లా నుంచి ఎంపికైన 11 మంది విద్యా ర్థులు రాష్ట్ర స్థాయికి వెళ్లనున్నారని తెలిపారు. గద్వాల జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సైతం ప్రతిభ చాటా లని ఆకాంక్షించారు. అనంతరం వివిధ దేశాల ప్రతినిధు లుగా పాల్గొన్న విద్యార్థులు తమ దేశాల సమస్యలపై చర్చిస్తూ, మానవ హక్కులు కాపాడేందుకు కృషి చేస్తా మన్నారు. భూగోళం వేడెక్కడంతో వాతావరణ మార్పు లు తిరిగి తీవ్రమైన పరిణామాలు చోటు చేసుకుంటు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్ష ణకు, ప్రపంచమంతా శాంతి నెలకొనేందుకు కృషి చేస్తా మని తెలియజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ, సోష ల్ ఫోరం తరఫున జిల్లా కలెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో మైఖేల్, సోషల్ ఫోరం ప్రతి నిధులు లక్ష్మీనారాయణ, ప్రతాప్, నరసింహులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి లింగమయ్య ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చ్ 25 (ప్రజా దర్బార్) శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయం స్వామి దేవాలయంలో, గణపతి , అంజనేయం స్వామి బొ డ్రాయి ప్రతిష్ట , లింగమ య్య ప్రతిష్ట మహోత్సవము పాల్గొన్న ఎమ్మెల్యే గద్వాల నియోజక వర్గం గట్టు మండల పరిధిలోని చిన్నోనిపల్లి ఆర్ అండ ఆర్ సెంటర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయం స్వామి దేవాలయం , గణపతి , అంజ నేయం స్మామి బొడ్రాయి ప్రతిష్ట , లింగ మయ్య ప్రతిష్ట మహోత్సవము కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మెహన్ రెడ్డి హాజరయ్యారు. అలాగే ఈ లింగమయ్య ప్రతిష్టలు సంద ర్భంగా ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజ లు నిర్వహించి స్వామి వారిని దర్శించు కోవడం జరిగినది . ఎమ్మెల్యే మాట్లాడుతూప్రతి గ్రా మంలో బడి, గుడి తప్పనిసరిగా ఉ ండాలి గ్రామలో దేవాల యాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధల తో దేవుని పూజిం చడం వల్ల శాంతి నెలకొల్పే గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలిదేవాలయఅభివృద్ధికోసం ఏవిధంగాపాటు పడుతున్నారు. అదేవిధంగా గ్రామ అభి వృద్ధికి కూడా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఐక్య తతో ఆ దైవ అనుగ్రహం తో గ్రామ , అభివృద్ధి చెందాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.గ్రామంలో పం డగ వాతావరణం నెలకొల్పం జరి గింది .గ్రామంలోని రైతులకు అభివృద్ధి చెందాలి పాడి పరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలి. ప్రజలం దరికీ ఆయు రారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండా లని మనస్ఫూర్తిగా స్వామి వారిని కోరుకోవడం జరిగి నది తెలిపారు.హిందూ ధర్మాన్ని కాపాడా లిహిందు వునని గర్వించు హిందువుగా జీవించు ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంధాలయం మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచులు దేవేందర్, వీరేష్, నాయకులు రామకృష్ణారెడ్డి, రామాంజనే యులు, చంద్రశేఖర్, శివరాం రెడ్డి శివారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సూర్య గౌడ్, రామకృష్ణ నాయుడు, నర్సింహలు, బసిరెడ్డి శ్రీనివాసులు, జయరాం గౌడ్, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు కోసం 5 ఎకరాల భూమి కేటాయించాలని వినతి



చేవెళ్ల, మార్చి 25(ప్రజాదర్బార్ ): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో డంపింగ్ యార్డు ఏర్పాటు కోసం 5 ఎకరాల భూమి కేటాయించాలని మున్సిపల్ ప్రజాప్రతినిధులు అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం చేవెళ్ల ఆర్డీవో కె. పార్థ సింహారెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్యలను మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, మనగమ్మ మల్లేష్, దూత మల్లేష్, కృష్ణా నాయక్ పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పెరుగుతున్న చెత్త సమస్యను దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డు అవసరం ఉందని వారు అధికారులకు వివరించారు. డంపింగ్ యార్డు కోసం అనుకూల స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆర్డీవో, తహసీల్దార్లు సానుకూలంగా స్పందించినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు యాదిరెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న అసెంబ్లీని ముట్టడిస్తాం

**హనుమకొండజిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చిలువేరు రమేష్**



హసన్ పర్తి (ప్రజాధర్బార్)25 మార్చి : తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ ఆదేశాల అనుసారం హసన్ పర్తి మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉద్యమకారుల పోరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రమేష్ హాజరై మాట్లాడుతూ, గత ఎనిమిది సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల హక్కులకై పోరాటం చేస్తున్నామని అన్నారు . కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలు తెలంగాణ ఉద్యమకారులకు ఇప్పటివరకు అమలు చెయ్యకపోవడం కమిటీ వేస్తానని చెప్పి మూడు సంవత్సరాలు కావస్తున్న కమిటీ వెయ్యకపోవడం పై రాష్ట్ర కమిటీ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యమకారులు పార్టీలకు సంఘాలకు అతీతంగా స్వచ్ఛందంగా అసెంబ్లీ ముట్టడికి హనుమకొండ జిల్లా నుండి ఉద్యమకారులు తరలిరావాలని చిలువేర్ రమేష్ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు భాషబోయిన రవీందర్ యాదవ్, ప్రధానకార్య దర్శి పోగుల రమేష్, పోతరాజు ప్రభాకర్, కుక్కల జ్ఞానేశ్వర్, సౌరం నాగరాజ్, రాజు, కమలాపూర్ మండల అధ్యక్షులు జేరిపోతుల రమేష్, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు ఇనుగల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అయిజ మున్సిపాలిటీ బడ్జెట్ రూ. 1063.14 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు పెద్దపీట:

**- అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ అధ్యక్షతనలో బడ్జెట్ సమావేశం: బడ్జెట్ సమావేశం లో పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింహారావు**





అయిజ మార్చి 25(ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 1063.14 లక్షల (10.63 కోట్లు) అంచనా బడ్జెట్‌కు మెజారిటీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సీఎం సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ బడ్జెట్ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింహారావు పాల్గొన్నారు.

అయిజ మున్సిపాలిటీ మరియు పట్టణ పారిశుధ్యం, పచ్చదనం మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు అధికారులు వెల్లడించారు.బడ్జెట్ కేటాయింపుల వివరాలు: మొత్తం అంచనా ఆదాయం రూ. 1063.14 లక్షలు.పారిశు ధ్య నిర్వహణ: 1 నుండి 20 వార్డులలో పారిశుధ్య పనుల కోసం రూ.144.50 లక్షలు.పట్టణంలో పచ్చదనం పెంపొందించేందుకు రూ. 91 లక్షలు. మౌలిక సదుపాయా లలో భాగంగా పార్కులు, వైకుంఠధామాలు, సంతల అభివృద్ధికి రూ. 70 లక్షలు.వెనుకబడిన ప్రాంతాలు మరియు పట్టణంలోని వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధి కోసం రూ. 24.99 లక్షలు. ఈ సందర్భం గా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ.. పట్టణ సర్వతో ముఖాభివృద్ధికి పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తోందని, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్ నరసింహారావు గారు మాట్లాడుతూ బడ్జెట్ నిధులను సక్రమంగా వినియోగించి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సైదులు, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, వివిధ వార్డుల కౌన్సిలర్లు మరియు మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లుకు కేబినెట్ ఆమోదం.. న్యాయవాదుల హర్షం

చేవెళ్ల, మార్చి 24(ప్రజాదర్బార్ ): తెలంగాణలో న్యాయవాదుల రక్షణ కోసం ప్రతిపాదించిన అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో చేవెళ్లలో న్యాయవాదులు ఆనందం వ్యక్తం చేశారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.గతంలో న్యాయవాదులపై జరిగిన దాడులు, హత్యల నేపథ్యంలో ప్రత్యేక చట్టం కోసం పలుమార్లు పోరాటాలు చేసినప్పటికీ ఫలితం రాలేదని, ఇటీవల చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న అడ్వకేట్ స్వప్న హత్యతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారిందని న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ ఘటనపై చేవెళ్లలో భారీ ర్యాలీ నిర్వహించడంతో పాటు ఆమన్గల్ బార్ అసోసియేషన్ మద్దతుతో అసెంబ్లీ ముట్టడి, విధుల బహిష్కరణ, నిరాహార దీక్షలు చేపట్టినట్లు తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లుకు ఆమోదం తెలపడం స్వాగతించదగిన విషయమని సీనియర్ న్యాయవాదులు మధుసూదన్ రెడ్డి, సురేందర్, గీతా వనజాక్షి, మాధురి, జైపాల్ తెలిపారు.గతంలో వామనరావు దంపతుల హత్య సమయంలోనే చర్యలు తీసుకుని ఉంటే స్వప్నలాంటి ఘటనలు నివారించవచ్చని వారు అభిప్రాయ పడ్డారు. ఇప్పటికైనా న్యాయవాదుల సమస్యలను గుర్తించి నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.న్యాయవాదులు శ్రీనివాస్, చొక్కం ఎట రవీందర్ మాట్లాడుతూ స్వప్న హత్య అత్యంత బాధాకరమని, ఆమెకు న్యాయం జరిగేలా నిందితులకు కఠిన శిక్షలు పడాలని డిమాండ్ చేశారు. నిందితులకు ఎవరూ బెయిల్ ఇవ్వకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మొకరం నర్సిములు, స్పోర్ట్స్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు తలారి ప్రకాశం, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయ నిధి



ప్రజాదర్బార్. మహేశ్వరం.మార్చి.. 25... రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేయడం జరిగింది,, ఇవాళ కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నేతల సమక్షంలో పేదలకు హాస్పిటల్లో వైద్యం పొందిన నిరు పేదలకు తుక్కుగూడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం ఇన్చార్జి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆసుపత్రి చికిత్స లు పేదలకు భారం పడకుండా ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు కార్పొరేట్ వైద్యంతో సహా రేషన్ కార్డులు ఉన్నవారికి అందరికీ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా శస్త్ర చికిత్సలు వైద్య సహాయం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు పేదల కుటుంబాల కు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని లక్ష్మారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ నేతలు రోగులు వారి బంధువులు పాల్గొన్నారు

# బహిరంగంగా పెట్రోల్ అమ్మిన వ్యక్తి పై కేసు.. 30 లీటర్ల పెట్రోలు స్వాధీనం..

**- బహిరంగంగా పెట్రోల్ అమ్మడం ప్రజల ప్రాణానికి హానికరం.. నిబంధనలకు విరుద్ధంగా డబ్బాలో పెట్రోల్ విక్రయం.. యజమానిపై వన్ టౌన్ లో కేసు నమోదు:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్..**




ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బహిరంగంగా పెట్రోలు విక్రయించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద కాన్ బేకరీ కి చెందిన నిందితుడు ఫైజల్ వాటర్ బాటిల్లలో బహిరంగంగా పెట్రోలు విక్రయిస్తుండగా వన్ టౌన్ పోలీసులు గుర్తించి అరెస్టు చేసినట్లు ఆయన తెలియజేశారు. అతని వద్ద నుండి 30 లీటర్ల పెట్రోల్‌ను, అధిక ధరలకు విక్రయించేందుకు సిద్ధంగా ఉ న్నటువంటి డబ్బాలను, స్వాధీనం చేసుకొని చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు ఎస్పీ తెలిపారు. ప్రాథమిక దర్యాప్తులో, అధిక ధరలకు డబ్బాల్లో పెట్రోల్ విక్రయిస్తూ ప్రజలను మోసం చేయడమే కాకుండా, భద్రతా నిబంధనలు పాటించకుండా అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ చర్యలు ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు తీవ్రమైన ముప్పుగా మారే అవకాశమున్నందున, సంబంధిత వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, నిబంధనలను అతిక్రమించి ఇలాంటి వ్యక్తులకు పెట్రోల్ సరఫరా చేసిన బంక్ యజమానిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రజలు "పెట్రోల్ కొరత" పేరుతో వ్యాప్తి చెందుతున్న పుకార్లను నమ్మవద్దని ఎస్పీ సూచించారు. అవసరానికి మించి పెట్రోల్ నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని, ఇలాంటి చర్యలు అగ్ని ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. పెట్రోల్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని, అందుబాటులో తగినంత నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. సందేహాస్పదంగా ఎక్కడైనా బహిరంగంగా పెట్రోల్ విక్రయం జరుగుతున్నట్లు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు "పెట్రోల్ లేదంటూ" దుష్ప్రచారం చేసేవారి మాటలకు నమ్మవద్దని, అలా చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇందులో ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ బి. సునీల్ కుమార్ ఉన్నారు.

# పెట్రోల్, గ్యాస్ నిల్వలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి




బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ప్రజాదర్బార్,కుత్బుల్లాపూర్, మార్చి, 25,నో స్టాక్ బోర్డులతో పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల వద్ద ప్రజలు పడుతున్న ఇబ్బందులపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటి వాటి సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేసి నిల్వ చేసుకున్నట్లయితే ప్రజలు ఇబ్బందులు పడేవారు కాదు. నేటి ఈ పెట్రోల్, గ్యాస్ సరఫరా కొరత సంఘటన యూరియా కొరత సంఘటనను గుర్తుకు తెస్తా ఉంది. దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి, అశ్రద్ధ మాత్రమే. ప్రస్తుతం విపత్తుతో యుద్ధం ఉన్న దేశాల కంటే యుద్ధం లేని మన దేశంలోనే ప్రజలు అవస్థలు పడతా ఉన్నారు. యుద్ధం జరుగుతా ఉంది, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు గురవుతారనే ముందస్తు ఆలోచన ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక నిల్వలు సేకరించుకోవాల్సి ఉండే. పరిపాలన గాలికి వదిలేయడం వల్లనే ఈ సమస్య తయారయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టుకోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడతా ఉన్నారు. ప్రస్తుత పరిస్థితికి తోడు ప్రధాని కరోనా వంటి పరిస్థితులకు ప్రజలు సిద్ధంగా ఉండండి అనడంతో ప్రజలు మరింత అయోమయానికి గురవుతున్నారు. కాబట్టి తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భేషజాలకు పోకుండా సమన్వయపరచుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలి.

## డంపింగ్ యార్డు కోసం 5 ఎకరాల భూమి కేటాయించాలని వినతి



చేవెళ్ల, మార్చి 25(ప్రజాదర్బార్ ): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో డంపింగ్ యార్డు ఏర్పాటు కోసం 5 ఎకరాల భూమి కేటాయించాలని మున్సిపల్ ప్రజాప్రతినిధులు అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం చేవెళ్ల ఆర్డీవో కె. పార్థ సింహారెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్యలను మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, మనగమ్మ మల్లేష్, దూత మల్లేష్, కృష్ణా నాయక్ పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పెరుగుతున్న చెత్త సమస్యను దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డు అవసరం ఉందని వారు అధికారులకు వివరించారు. డంపింగ్ యార్డు కోసం అనుకూల స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆర్డీవో, తహసీల్దార్‌లు సానుకూలంగా స్పందించినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు యాదిరెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ లావణ్య



మల్కాజిగిరి, మార్చి 25, (ప్రజాదర్బార్): బస్తీ దావాఖానాలను అందుబాటులోకి తీసుకొచ్చి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ లావణ్య అన్నారు. బుధవారం ఆమె, గౌతం నగర్ డివిజన్ పరిధి లోని హిల్ టాప్ కాలనీ లో పేదల కోసం నిర్మించిన బస్తి దవాఖాన భవనాన్ని పరిశీలించారు. మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశాల మేరకు ఇక్కడ నూతనంగా నిర్మించిన బస్తి దవాఖాన భవ నాన్ని పరిశీలించటం జరిగిందన్నారు. సాధ్య మైనంత త్వరగా దీనిని ప్రజలకు అందుబా టులోకి తెస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్, బైరుఅనిల్, మర్రి శ్రీనివాస్, వెంకటేష్, అశోక్, హిల్ టాప్ కాలనీ వాసులు పాల్గొన్నారు


## మ్యాథమెటిక్స్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ లో సిద్ధార్థ విద్యార్థులకు బంగారు పతకం



ప్రజాదర్బార్, కరీంనగర్ :కరీంనగర్ భగత్నగర్లోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ నందు రాష్ట్ర స్థాయిలో 8వ తరగతి చదువుతున్న డి.హాశ్విత్ కుమార్ 3వ స్థానంలో, 7వ తరగతి చదువుతున్న కె.దివ్య 4వ స్థానంలో, 9వ తరగతి చదువుతున్న ఎస్. హరిచందన 5వ స్థానంలో ఉత్తీర్ణత సాధించి బంగారు పతకము ప్రశంసా పత్రాన్ని గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, మారుతున్న సమాజంలో ప్రతి విద్యార్థి ఇలాంటి పోటీపరీక్షలను తట్టుకుంటూ గొప్ప విజయాలను సాధించాలని విద్యార్థులనుద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం ఇతర విద్యార్థులు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

## చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి:సర్పంచ్ వార్వాళ్ళ అంజిలయ్య

కుల్కచర్ల,మార్చి25(ప్రజాదర్బార్) వికారాబాద్ జిల్లా పరిగి నియోజ కవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలోని 3వ అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం స్థానిక సర్పంచ్ వార్వాళ్ళ అంజిలయ్య ఆకస్మికంగా సందర్శించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అంగన్వాడి టీచర్ అనసూయ కు సూచించారు.




## దేవాలయ సింహద్వారం భక్తి,విశ్వాసం మరియు సంప్రదాయాలకు ప్రతీక

### - దేవుని గుడి తండాలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం మరియు దేవాలయ సింహద్వారం ప్రారంభోత్సవం-ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



రంగారెడ్డి 25 మార్చి (ప్రజాదర్బార్):– దేవాలయ సింహధ్వారం అనేది దేవాలయానికి ప్రవేశ ద్వారం మాత్రమే కాదని,అది మన భక్తి,విశ్వాసం మరియు సంప్రదాయాలకు ప్రతీకని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. కేశంపేట మండలం దేవుని గుడితండాలో శ్రీ లక్ష్మీఅలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సింహద్వారా ఆవిష్కరణ మరియు కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజకార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు తాంద్ర విష్ణువ ర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,దేవునిగుడితండా సర్పంచ్ సుజాత హన్మంత్ నాయక్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,ఇప్పలపల్లి సర్పంచ్ జంగయ్య,మాజీ సర్పంచ్ ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి రాంచదర్, ఉపసర్పంచులు రవి నాయక్,జ్యోతి నరేందర్ రెడ్డి,నాయకులు బద్రు నాయక్,నరేందర్,రామకృష్ణ హన్మంత్,శ్రీను,రతన్,దేవునిగుడి తాండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు వెంటనే మంజూరు చేయాలి:బి ఆర్ఎస్




చింతకాని ప్రజా దర్బార్ మార్చి 25..(ప్రతినిధి) చింతకాని మండలంలోని 26 గ్రామాలలో గ్రామసభల ద్వారా రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి తక్షణమే మంజూరు చేయాలని బిఆర్ఎస్ మండల కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా పారదర్శకంగా అర్హుల జాబితాను ప్రకటించి, నిజంగా ఇల్లు అవసరమైన పేద కుటుంబాలకు వెంటనే ఇళ్లు కేటాయించాలని వారు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, అమలులో జరుగుతున్న జాప్యంపై మండల కమిటీ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, లేనిపక్షంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత ఉద్యమాలను చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ మేరకు మండల ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘ నాయకులు మంకేన రమేష్, మండల పార్టీ కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మండల నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, వంకాయలపాటి లచ్చయ్య, ఎక్స్ ఎంపీపీ పోనుగోటి రత్నాకర్, సర్పంచులు పరిశుద్ధ రావు (కోమట్లగూడెం), చాపల మడుగు వీరబాబు (తిర్లాపురం), గ్రామ శాఖ అధ్యక్షుడు పర్సుగాని ఎడుకొండలు, నర్సింపురం గ్రామ అధ్యక్షుడు నన్నొక నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి ఏకలవ్య మోడల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఇంద్రవెల్లి, ప్రజాదర్బార్ మార్చి 25: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఇంద్రవెల్లి మండలంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులు, విద్యార్థుల హాజరు పట్టిక, భోజన మెనూ ఆయన పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం వసతి గృహంలో పలువురు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న భోజన నాణ్యతను, వసతి గృహంలోని సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఇంగ్లీష్ భాషా, సబ్జెక్టుపై నైపుణ్యం పెంచుకోవాలని సూచించి, వారిని పలు ప్రశ్నలు అడిగి సమాధానాలను రాబట్టారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, పారిశుధ్యం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాల ఆవరణ లోని వాకింగ్ మరమ్మతులు చేపట్టి త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అంతకుముందు పాఠశాలలోని వంట గది, సరుకు నిల్వల గది, భోజన శాల, వసతి గృహాలను పరిశీలించారు. పాఠశాల లో అవసరమైన స్పోర్ట్స్ షూస్, గ్రిజర్స్, ఇతర సౌకర్యాలు, వసతులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలి ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ రేఖ రాణి, డిఈ శివ ప్రసాద్, పిఈటి సరిత, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ అభయాంజనేయ సీతారామ చంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టా ధ్వజస్థంభ స్థాపన



కరకగూడెం,మార్చి25(ప్రజాదర్బార్): మండలంలోని అనంతారం గ్రామంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ అభ యాంజనేయ సీతా రామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్టా మహో త్సవం, ధ్వజస్థంబ స్థాపనలో భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావుసతీమణి సుధారాణి, మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొ ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య, సర్పంచ్ పాయం కృష్ణవేణి, నాయ కులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

సంఖ్య గెజిట్ నెం.48/2026
సంఖ్య.జి2/766/2025 తేది: 18-02-2026

భూసేకరణ, పునరావాస, పున:స్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**ఫారం -VII**
**(Declaration) రూఢీ ప్రకటన**

నాగర్‌కర్నూల్ జిల్లా **తిమ్మాజిపేట** మండలములోని **అవంచ** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ. 3.12** గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా **డిస్ట్రిబ్యూటరి కెనాల్ -42 (మైనర్-ఎంఎల్-3)** నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి **ఎ॥లు 3.12** గుం॥ భూమి **డిస్ట్రిబ్యూటరి కెనాల్ -42 (మైనర్-ఎంఎల్-3)** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము:అవంచ మండలం:తిమ్మాజిపేట జిల్లా:నాగర్‌కర్నూల్

| క్ర స. | సర్వే నెం. / ఎస్‌డి నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ ఆరు తడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణం ఎ.సెం/ ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 484 | పట్టా | మెట్ట | 1.06 | గాదె కస్పారెడ్డి తండ్రి శౌరెడ్డి (0.09) కొమ్మారెడ్డి శౌరిలు తండ్రి జైపాల్‌రెడ్డి (0.05) అల్లం స్వర్ణమేరి భర్త వినోద్‌రెడ్డి (0.05) గాదె ఆరోగ్యమేరి భర్త కస్పారెడ్డి (0.05) కొమ్మారెడ్డి జోసఫ్‌రెడ్డి తండ్రి సంసన్‌రెడ్డి (0.22) గాదె ప్రణయ్ కుమార్ తండ్రి కస్పారెడ్డి తుమ్మ సురేందర్‌రెడ్డి తండ్రి మర్రెడ్డి సలివిండ్ల దిలీప్‌కుమార్ తండ్రి ఆనంద్‌రెడ్డి బాట | 483 | బాట | 471 | 485 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 483 | పట్టా | మెట్ట | 0.03 | వస్పరి వెంకటయ్య తండ్రి బాలయ్య (0.03) సిద్దపురం చంద్రయ్య తండ్రి మల్లయ్య సంభ బీరయ్య తండ్రి పెద్ద నీలయ్య సంభ మహేష్ తండ్రి పెద్ద నీలయ్య సాదె లింగమ్మ భర్త రాంలింగయ్య సడె రవి తండ్రి రామేశ్వర్ బొగాండ్ల బీరమ్మ భర్త బీరయ్య బొగాండ్ల చంద్రమ్మ భర్త జంగయ్య సాదె రాజు తండ్రి సుధాకర్ సాదె అంజమ్మ భర్త సుధాకర్ బాట | 481 | 484 | 472 | 487 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 471 | పట్టా | మెట్ట | 0.20 | కుమ్మరి ఆంజనేయులు తండ్రి వెంకటయ్య (0.02) బొడ్డుపల్లి నరేందర్ తండ్రి రాములు (0.02) డి.పురుషోత్తం తండ్రి రాములు (0.02) కుమ్మరి సత్యనారాయణ తండ్రి గాలయ్య (0.04) కుమ్మరి సత్యం తండ్రి నర్సింహులు (0.03) కుమ్మరి భారతమ్మ భర్త భాస్కర్ (0.02) కుమ్మరి నర్సమ్మ భర్త నర్సింహులు (0.05) మాధవి భర్త కుమ్మరి నారాయణ కుమ్మరి నారాయణ తండ్రి నర్సింహులు కుమ్మరి రాఘవేందర్ తండ్రి రాములు కుమ్మరి లక్ష్మినారాయణ తండ్రి వెంకటయ్య బొడ్డుపల్లి అజయ్ తండ్రి రవీందర్ కుమ్మరి లక్ష్మినారాయణ తండ్రి వెంకటయ్య | 472 | 470 | 468 | 484 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 472 | పట్టా | మెట్ట | 0.23 1/2 | బలాదూర్ రఘు తండ్రి జంగయ్య (0.06) రాచెర్ల సత్యనారాయణ వర్మ భర్త శవయ్య వర్మ (0.11 1/2) బాల్టురి లోకమ్మ భర్త జంగయ్య | 473 | 471 | 467 | 483 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 467 | పట్టా | మెట్ట | 0.21 | ఏరువ సుజాత భర్త విజయరెడ్డి (0.21) గాదె చిన్నపురెడ్డి తండ్రి సామ్‌సన్‌రెడ్డి గాదె జోసఫ్‌రెడ్డి తండ్రి చిన్నపురెడ్డి గాదె చిన్నపురెడ్డి తండ్రి ఇన్నారెడ్డి | 466 | 468 | - | 472 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 468 | పట్టా | మెట్ట | 0.18 1/2 | గాదె మర్రెడ్డి తండ్రి శౌరెడ్డి (0.18 1/2) కొమ్మారెడ్డి సాంసన్‌రెడ్డి తండ్రి మర్రెడ్డి తుమ్మ రేణుక భర్త సురేంధర్‌రెడ్డి సలివిండ్ల దిలీప్‌కుమార్ తండ్రి ఆనంద్‌రెడ్డి | 467 | 469 | - | 471 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తము | | 3.12 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు / ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియ నందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.


సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే) యూనిట్-I,యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టరు, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్

DIPR RO.No.1331/LA/PP/Advt/Pub/2025-26

## ఎంఈఓ ఆఫీస్ లో ఖాళీ కుర్చీల దర్శనం

# ప్రైవేట్ స్కూళ్ల ఆగడాలుపై పర్యవేక్షణ శూన్యం





హుజూర్నగర్,మార్చి25 ప్రజా దర్బార్ హుజూర్నగర్ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు ప్రజల సమస్యలు తీర్చడానికి ఉండాలి, కానీ హుజూర్ నగర్‌లోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం మాత్రం ఇందుకు విరుద్ధంగా కనిపిస్తోంది. ఎన్ఎస్పీ క్యాంప్ పరిధిలో ఉన్న ఈ ఆఫీసులో అధికారుల జాడ లేక, కేవలం ఖాళీ కుర్చీలు మాత్రమే దర్శనమిస్తుండటంతో స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయానికి ఏ పని మీద వెళ్లినా అధికారులు సీట్లలో ఉండటం లేదని బాధితులు వాపోతున్నారు. ఆఫీసు మొత్తం మీద కేవలం ఒక అటెండర్, డెప్యుటేషన్ మీద ఉన్న మరో సిబ్బంది తప్ప మరెవరూ కనిపించని పరిస్థితి. అసలు ఈ కార్యాలయంలో ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారు ప్రభుత్వం జీతాలు ఇస్తుంది కుర్చీలకు, బల్లలకా లేక విధి నిర్వహణలో లేని ఉద్యోగులకా అని ప్రజలు నిలదీస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని విమర్శలు వస్తున్నాయి.ఒకవైపు కార్యాలయం ఇలా ఉంటే, మరోవైపు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరం పూర్తి కాకముందే, జూన్‌లో ప్రారంభం కావాల్సిన వచ్చే ఏడాది పాఠ్యపుస్తకాల అమ్మకాలను ఇప్పుడే మొదలుపెట్టాయి. ఈ దోపిడీని అరికట్టాల్సిన ఎంఈఓ కార్యాలయం మౌనం వహించడం వెనుక ఉన్న మర్మమేంటని పేరెంట్స్ కమిటీ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. మేము మా సమస్యలు చెప్పుకోవడానికి వస్తే ఆఫీసులో ఒక్క అధికారి కూడా ఉండరు. అసలు అధికారులు ఏ సమయంలో అందుబాటులో ఉంటారో చెబితే ఆ టైమ్‌కే వస్తాం,అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పుస్తకాల అమ్మకాల వెనుక, కార్యాలయ గైర్హాజరీ వెనుక అధికారుల వాటాల హస్తం ఉందా అనే అనుమానాలను ప్రజా సంఘాల నాయకులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి, హుజూర్ నగర్ ఎంఈఓ కార్యాలయం తీరును మార్చాలని, విధులకు గైర్హాజరయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

## ఒత్తిడి జయించి ఆత్మవిశ్వాసంతో

# ముందుకు సాగాలి సబ్ కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడ : నసరుల్లాబాద్:మార్చి 25. ప్రజాదర్బార్. నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో సబ్ కలెక్టర్ కిరణ్మయి బుధవారం ముచ్చటించారు. పరీక్షలను ఒత్తిడిగా భావించకుండా ఒక అవకాశంగా తీసుకోవాలని ఆమె సూచించారు. భయం మీ ప్రతిభను తగ్గిస్తుంది. ధైర్యం మీ విజయాన్ని నిర్ణయిస్తుంది అంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. సమయపాలనతో ప్రశ్నపత్రాన్ని సమగ్రంగా అర్థం చేసుకుని సమాధానాలు రాస్తే మెరుగైన ఫలితాలు సాధ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత స్థానాలు సాధించగలరని తెలిపారు. గురుకుల పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, అధిక మార్కులతో తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్లావత్ మాధవరావు, స్థానిక




సర్పంచ్ లక్ష్మి శంకర్ నాయక్, ఆర్ఐ వెంకటస్వామి, ఎంపీడీవో కే. రవీశ్వర్ గౌడ్, ఎంపీఓ సూర్యకాంత్, ఏపీఓ సౌజన్య, ఉప సర్పంచ్ చౌదరి, స్థానిక సెక్రటరీ రాజేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెర్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## అసెంబ్లీలో 2 లక్షల ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్ ప్రకటించాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.తిరుపతి




హుస్నాబాద్ మార్చి 25 ప్రజాదర్బార్ రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగ యువతపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీకై చర్చించి ఉద్యోగాల భర్తీకై అసెంబ్లీలో సీఎం ప్రకటించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో అధికార పక్షం ప్రతిపక్షం ఒకరిపై ఒకరు ఆరోపణ చేసుకుంటూ సమయాన్ని వృథా చేయకుండా నాడు తెలంగాణ వస్తే మా ఉద్యోగాలు మాకే వస్తాయని 1236 మంది నిరుద్యోగ యువత ఆత్మ బలిదానాలు చేసుకొని సాధిస్తే నేడు పాలకులు ఉద్యోగాల గురించి చర్చించకుండా వారి వ్యక్తిగత సమస్యలపై చర్చించుకుని సమయాన్ని వృధా చేయకుండా తక్షణమే రెండు లక్షల ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్ విడుదలకై సీఎం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆత్మబలిదారుల మీద స్వరాష్ట్రం సాధిస్తే గత పాలకులు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా వారి ఇంట్లో ఉద్యోగాలు భర్తీ చేసుకొని ఫామ్ హౌస్ లు నిర్మించుకొని వారు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందారు కానీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు అధికార పక్షము మూసి హైడ్రా మెట్రో విస్తరి కరణ చేస్తామనడం చాలా సంతోషకరం, కానీ నిరుద్యోగ యువతపై ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రత్యేక దృష్టి పెట్టకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రం సాధించుకుంటే ఇంటికొక ఉద్యోగం వస్తాయని నాడు ఆత్మ బలిదానాలు చేసుకొని సాధించుకున్న రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో అధికార పక్షం పూర్తిగా విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము అసెంబ్లీలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్ ప్రకటించకపోతే ఈనెల 26న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా యువత ఉద్యోగ ఉపాధి సాధనకై పోరాటాలకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## కొనుగోలుదారు అఫిడవిట్‌తోనే సాదాబైనామా పరిష్కారం.!

## జీవో--76తో ప్రక్రియ సరళీకరణ చేసిన ప్రభుత్వం

### 9.26 లక్షల దరఖాస్తులకు మార్గం సుగమం



హుస్నాబాద్ మార్చి 25 ప్రజాదర్బార్ సాదాబైనామా భూముల సమస్యను మరింత సులభంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో జీవో నం.76ను జారీ చేస్తూ, ఇకపై అమ్మకందారు అఫిడవిట్ ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. కొనుగోలుదారు అఫిడవిట్ సమర్పిస్తే సరిపోతుందని కొత్త మార్గదర్శకాల్లో పేర్కొంది. దీంతో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అనేక ఆటంకాలు తొలగే అవకాశముంది. అదేవిధంగా జీవో నం.77 ద్వారా చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం ఊరట కల్పించింది. ముఖ్యంగా 5 ఎకరాల వరకు భూములపై ఉన్న సాదాబైనామా లావాదేవీలను పరిశీలించి క్రమబద్ధీకరించేందుకు అనుమతి ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియను కలెక్టర్లు అమలు చేయనున్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ, గతంలో కొనుగోలుదారు మరియు అమ్మకందారు ఇద్దరి నుంచి అఫిడవిట్ తీసుకోవాలన్న నిబంధన వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకుని కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 9 లక్షలకు పైగా సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, తాజా నిర్ణయంతో వాటికి పరిష్కారం లభించే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని మంత్రి పేర్కొన్నారు. అయితే, దరఖాస్తుదారు ఇచ్చిన అఫిడవిట్‌లోని వివరాలు అవాస్తవమని తేలితే లేదా ఉద్దేశపూర్వకంగా ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించారని నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అంతేకాకుండా, సాదాబైనామా రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడంతో పాటు చెల్లించిన ఫీజు, స్టాంప్ డ్యూటీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. సాదాబైనామా దరఖాస్తులపై అభ్యంతరాలను స్వీకరించేందుకు సంబంధిత భూముల వివరాలను భూభారతి పోర్టల్‌లో 30 రోజుల పాటు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఒకవేళ అభ్యంతరాలు వస్తే దరఖాస్తు ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేస్తారని ప్రభుత్వం తెలిపింది.

# శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం



నిజాంసాగర్ (జుక్కల్) మార్చి 25, ప్రజా దర్బార్: బిచ్కుంద మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణంలో బుధవారం ఎన్ సీసీఎఫ్,మార్క్ ఫెడ్ సహకారంతో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో శనగ కొనుగోలు కేంద్రంను మున్సిపల్ చైర్మన్ సీమా రమేష్ షేట్కార్,ఏఎంసీ చైర్మన్ దొడ్ల కవిత ప్రభాకర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ పడిగేల భాగ్యలక్షి ప్రేమ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శనగ రైతుల కోసం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. దళారుల బెడద లేకుండా రైతులు నేరుగా శనగలను కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలన్నారు.శనిగ క్వింటాలు మద్దతు ధర 5,875 రూపాయలు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పడిగేల భాగ్యలక్షి ప్రేమ్ కుమార్,కౌన్సిలర్లు దర్పల్ కార్తీక సంతోష్,దర్పల్ గంగాధర్,నాయకులు సాయిని అశోక్,రవి పటేల్, భాస్కర్ రెడ్డి,సాహిల్ షేట్కర్, బందు పటేల్,ఖలీల్, ఎంఎఓ అమర్ ప్రసాద్,మార్కెట్ సెక్రటరీ రాజ్ కుమార్, ఎఫ్ఎస్ సీఎస్ సీఈఓ శ్రావన్ కుమార్,ఎఈఓ లు సిబ్బంది పాల్గొన్నారు.

# బెజ్జంకి జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



బెజ్జంకి,మార్చి 25(ప్రజాదర్బార్): బెజ్జంకి జాతర పోస్టర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించడం జరిగింది.మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర మహోత్సవాలు తేదీ 25-03-2026 నుండి 09-04-2026 వరకు జరుగనున్నాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సమక్షంలో బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జాతరకు సంబందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం ఆయనకు ఆలయ కమిటీ జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్,ఆలయ పూజారి శేష మధుసూదనాచారి,డైరెక్టర్లు బేజుగాం ప్రసాద్,గుబిరే చెంద్రం,పొట్లపల్లి ప్రభాకర్,బోనాల మల్లేశం,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,పురుమ నారాయణరెడ్డి,ఐలేని మహేందర్ రెడ్డి,బుట్ల చెంద్రప్రకాష్,ఇస్కిల్లా ఐలయ్య,బోనగిరి శ్రీనివాస్,కొండ్ల ప్రకాష్,జంగిటి శంకర్,దొమ్మటి శ్రీహరి,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు మోడల్ హౌస్‌లో అవగాహన



రామారెడ్డి ,25 మార్చి, ( ప్రజాదర్బార్ ) : ఇందిరమ్మ ఇల్లు పథకం మంజూరై, నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులకు మండల కేంద్రంలో నిర్మించిన మోడల్ హౌస్‌ను పరిశీలించి, ఐదు లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలనే అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంపీడీవో నాగేశ్వరరావు మాట్లాడుతూ, మోడల్ హౌస్‌లో ఇంటి డిజైన్, నాణ్యమైన మెటీరియల్స్, నిర్మాణ దశలు, ఐదు లక్షల రూపాయల బడ్జెట్‌లో పూర్తి వివరాలను విధానాలు వివరించారు.అధికారులు లబ్ధిదారులకు ఇంటి నాణ్యత, సమయ పాలన, ప్రభుత్వ మార్గదర్శకాల పాటింపు, సబ్సిడీ వాపసులు వంటి కీలక అంశాలపై సమగ్ర సమాచా రం అందించారు. ఈ పథకం ద్వారా మండలంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు స్థిరమైన ఆవాసాలు అందుతాయని అధికారులు తెలిపారు. లబ్ధిదారులు ఈ అవగాహన నుంచి లభించిన సమాచారం తమ ఇళ్ల నిర్మాణానికి ఎంతగానో ఉపయోగపడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. మండలంలో ఇందిరమ్మ ఇల్లు పథకం వేగంగా పూర్తి అవుతుందని ఆశాభావం వ్యక్తమైంది.ఈ అవగాహన కార్యక్రమంలో సర్పంచ్‌లు, డిప్యూటీ ఇంజనీర్ (హౌసింగ్) సుభాష్, ఎంపీడీవో కే. నాగేశ్వర్, అసిస్టెంట్ ఇంజనీర్ (హౌసింగ్) కుమారి శ్రీజ, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాజన సభ...



హనుమకొండమార్చి 25, 2026వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ బ్యాంకు బాధ్యతల ఇన్‌చార్జ్ చాహత్ బాజ్ ఫాయ్ అధ్యక్షతన మహాజనసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకు పరిపాలన నివేదికను మరియు 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివరాలను మహాజనసభ ముందుంచి ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అలాగే రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు సభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందినట్లు వెల్లడించారు. బ్యాంకు డిపాజిట్ సేకరణ మరియు రుణవితరణలో నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, లాభాల దిశగా ముందుకు సాగుతున్నదని తెలిపారు. రైతులకు మరియు సహకార సంఘాలకు సమయానికి రుణాలు అందజేసి వ్యవసాయ అభివృద్ధికి బ్యాంకు కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. పాక్స్ యాక్సిలరేటరీ కార్యక్రమం కింద నాబార్డ్ సహకారంతో నాలుగు సహకార సంఘాలకు డ్రోన్లు మరియు జనౌషధి కేంద్రాల స్థాపనకు తక్కువ వడ్డీపై రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇదే మార్గంలో ఇతర సంఘాలు కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ చంద్రశేఖర్ రవి మాట్లాడుతూ, పాక్స్ యాక్సిలరేటరీ కార్యక్రమం ద్వారా సహకార సంఘాలను బలోపేతం చేయడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టి రైతులకు మెరుగైన సేవలు అందించడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమాలను అన్ని సంఘాలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా సహకార అధికారులు మాట్లాడుతూ, సహకార సంఘాల అభివృద్ధి కోసం బ్యాంకులు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారులు సంజీవరెడ్డి, నీరజ, వాల్యా నాయక్, కోదండ రాములు, వరలక్ష్మి, రామ్మోహన్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, తోటపంటల శాఖ, మత్స్యశాఖ అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు, బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహక అధికారి వజీర్ సుల్తాన్, ప్రధాన మేనేజర్ ఉషశ్రీ, ఉప ప్రధాన మేనేజర్ అశోక్, బ్యాంకు ప్రత్యేక విధుల అధికారి విజయ కుమారి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సమీక్ష



జన్నారం, మార్చి 25 (ప్రజాదర్బార్) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య జన్నారం మండలంలో పర్యటించి అభివృద్ధి పనులను సమీక్షించారు. బుధవారం పోనకల్, జన్నారం గ్రామపంచాయతీలను సందర్శించిన ఆయన, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పరిపాలనా వ్యవహారాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పిపివి పార్క్‌ను పరిశీలించి, పార్క్ అభివృద్ధి, నిర్వహణపై అవసరమైన సూచనలు చేశారు. గ్రామాల్లో కొనసాగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరితగతిన అందజేయాలని సూచించారు. తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీఓ ఉమర్ షరీఫ్, ఎంపీఓ జలంధర్, హౌసింగ్ ఏఈ లయకత్ అలీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నందన్ వర్మ, పోనకల్ సర్పంచ్ జక్కు సుష్మా, ఉపసర్పంచ్ జలపతి, జన్నారం సర్పంచ్ కళావతి, మాజీ సర్పంచ్ నందు నాయక్, పోనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు రాహుల్, శ్రీపాల్, బిల్ కలెక్టర్ అనిల్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం డాక్టర్ ప్రియాంక

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 25 ప్రజా దర్బార్ నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు పాలెం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు ఈ వైద్య శిబిరాన్ని సర్పంచి బోనాసి రామకృష్ణ ఉపసర్పంచ్ గోవిందు శ్రీనివాసులు ప్రారంభింఇట్టి క్యాంపుకు కంటి వైద్య నిపుణులు పంటి వైద్య నిపుణులు జనరల్ మెడిసిన్ చిన్నపిల్లల వైద్య నిపుణులు మరియు ఆర్థోపెడిక్ తో పాటు స్త్రీ వైద్య నిపుణులు పాల్గొని 389 మంది రోగులను పరీక్షించడం జరిగిందని తెలియజేశారుప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీనందు ఆరు రకాలైన స్పెషలిస్ట్ వైద్యులచే క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి శిబిరల యందు మాతా శిశు కిశోర బాలికలు మరియు వయోవృద్ధుల సంరక్షణ 14 సంవత్సరాల బాలికలకు హెచ్ పి వి హ్యూమన్ హ్యాపీలోమా వైరస్ ఇంజక్షన్ ఇచ్చుట గురించి మరియు అసంక్రమిత వ్యాధులైన మధుమేహము క్యాన్సర్ అధిక రక్తపోటు గురించి స్క్రీనింగ్ చేయడం అలాగే క్షయ మరియు ఎయిడ్స్ స్క్రీరింగ్ చేయుట జరిగిందని అంటువ్యాధుల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది మరియు వడదెబ్బ నివారణ నిర్వహణపై చర్చించడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో డాక్టర్ సత్యలక్ష్మి డాక్టర్ సాయిరాం గౌడ్ డాక్టర్




నారాయణ డాక్టర్ ప్రియా డిపిఎమ్ఓ వెంకటయ్య పీహెచ్ఎన్ జక్లిన్ హెడ్నర్స్ ఎలిషా దాయి ఆరోగ్య విస్తరణ అధికారి బాదం రాజేశ్వర్ సూపర్వైజర్ గోవింద్ సుజాత హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ఏఎన్ఎంలు గజవర్ధనమ్మ వెంకటమ్మ సుగుణ కృష్ణవేణి పద్మ యాదమ్మ సంధ్య కళావతి విజయ ఎం ఎల్ హెచ్ పి దీప్తి వివిధ గ్రామాల ఆశ వర్కర్లు ల్యాబ్ టెక్నీషియన్ ఇస్లావత్ వెంకటేష్ ఆరోగ్య మిత్రాలు మౌలాలి సమీర్ బాబా శ్రీశైలం జగన్ పాల్గొని క్యాంపును దిగ్విజయంగా నిర్వహించడం జరిగిందని డాక్టర్ ప్రియాంక తెలియజేశారు

# అభివృద్ధి పేరుతో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించిన కాంట్రాక్టర్ సహకరిస్తున్న అధికార యంత్రాంగం

కారేపల్లి, ప్రజాదర్బార్ మా ర్చ్ 25 అభివృద్ధి పేరుతో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించిన కాంట్రాక్టర్ వారికి అధికారులు సహకరిస్తున్నరాని గుట్ట కింది గుంపు సర్పంచ్ ఉండం రాఘవులు అన్నారు. సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీ లో బుధవారం అక్కడ మట్టిని తొలుతున్న లారీలను గ్రామస్తులుబంద్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జాతీయ ఆహార ధాన్యాల గోడశీ నిర్మాణం కోసం అని స్థల కేటాయింపు జరిగిందని చెప్పే సింగరేణి మండల అధికార యంత్రాంగం మాయమాటలు చెప్పి అక్కడ నుండి ఒక కాంట్రాక్టర్ కు పనులను అప్పజెప్పూ అక్కడ ఉన్నటువంటి ప్రకృతిని విధ్వంసం చేస్తూ అడవి ప్రాంతాన్ని, గుట్టని చెట్లని విధ్వంసం చేస్తూ గ్రావెల్ తోలకాలు జరుపుతూ కాంట్రాక్టర్ లక్షలలో అర్జిస్తూ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు. వివరాల్లోకి వెళితే కుట్టకింద గుంపు గ్రామపంచాయతీ పరిధిలో ఎటువంటి ఎన్ఎఫ్సి గోడౌన్స్ రాలేదని, దాని కోసమే ఇతర ప్రదేశంలో స్థలం కేటాయింపు జరిగినయని,ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గ్రామపంచాయతీ లో ఉన్నటువంటి అమాయక ఆదివాసి ప్రజలను అడ్డుపెట్టుకొని మట్టిని ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటూ కోట్లు గడించే వ్యాపారాన్ని కాంట్రాక్టర్ ఇక్కడ చేస్తున్నారు. దానివల్ల విపరీతమైన పర్యావరణ సమస్యలు దుమ్ము గ్రామాలకు రావడం వల్ల శ్వాసకోశ సంబంధించిన వ్యాధులతో చిన్న పిల్లలు, వృద్ధులు, గ్రామస్తులు అందరూ విపరీతంగా ఇబ్బంది పడుతున్నారు.ప్రకృతిని విధ్వంసం చేయడమే కాకుండా గ్రామంలో ఉన్న ప్రజల యొక్క ఆరోగ్యాల మీద దెబ్బ కొట్టే ప్రయత్నం చేస్తూ కాంట్రాక్టర్ మాత్రం కోట్లు గడించే వ్యాపారాన్ని ఇక్కడ విస్తరించి ఉన్నారు.ఈ పని కోసం సింగరేణి మండల అధికార




యంత్రాంగం పూర్తిగా సదరు కాంట్రాక్టర్కు సహకరిస్తూ గ్రామపంచాయతీ అనుమతి లేకుండా, మైనింగ్ డిపార్ట్మెంట్ వారి అనుమతి లేకుండా యథేచ్ఛగా అక్రమ తోలకాలు చేస్తున్నారు. అభివృద్ధి పనులను గ్రామస్తులు, సర్పంచ్ ఎటువంటి ఆటంకాలు కలిగించడం లేదు కానీ అభివృద్ధి పేరుతో వ్యాపార సామ్రాజ్యాన్ని చేస్తున్నటువంటి చర్యలను ఖండిస్తుంది. అభివృద్ధి పనులు చేపట్టాలంటే అనేకమైనటువంటి సదునుగా ఉన్నటువంటి స్థలాలు ఉన్న ప్రాంతంలో చేయాల్సి ఉంటుంది. కానీ ప్రకృతిని విధ్వంసం చేసి అభివృద్ధి చేస్తామంటే సహించేది లేదు. ఇటువంటి పనులను తక్షణమే నిలిపివేసి అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఈసం లక్ష్మీనరసు, ఉండం నవీన్, అంజయ్య, ఈసం పాపయ్య, ఈసం సుధాకర్, కోటయ్య, రమేష్, పొమ్మయ్య, కుంజరాములు, సంజీవరావు, వినోద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు పన్నుల వసూళ్లతో పట్టణ అభివృద్ధి పనులకు దోహదం

## - కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలి-

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (తొర్రూరు) మార్చి 25 (ప్రజాదర్బార్): పట్టణాలు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం తొర్రూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ హాజరై మాట్లాడుతూ గ్రామాలు పట్టణాలు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని అందులో భాగంగానే గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి అభివృద్ధికి దోహద పడిందని తెలిపారు. తొర్రూరు మున్సిపల్ పట్టణ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయాలని అందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు. వార్డులలో అంతర్గత అభివృద్ధి పనులు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులు, పట్టణ ప్రకృతి వనాల అభివృద్ధి, చెట్లు నాటడం, పచ్చదనం, పరిశుభ్రత పాటించడం. 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలి కార్యక్రమంలో భాగంగా షెడ్యూలు ప్రకారం కేటాయించిన అభివృద్ధి పనులు నిర్వహించాలని, తమ వార్డు పరిధిలో ఏం జరుగుతుందనే అంశాలను గమనిస్తూ ఉండాలని యువత చెడు వ్యసనాలకు ఆడట్టు కాకుండా గమనిస్తూ ఉంటూ ఏదైనా సంఘవిద్రోహ కార్యక్రమాలకు పాల్పడితే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని తెలిపారు, పట్టణ పరిధిలో అభివృద్ధి పనులు నిర్వహించడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కౌన్సిల్ సమావేశం ఆమోదం తీసుకొని పనులను ప్రారంభించాలని, పట్టణంలో ఎప్పటికప్పుడు ఉదయమే శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ యొక్క పన్నులను చెల్లించాలని, తద్వారా పట్టణ అభివృద్ధికి తమ భాగస్వామ్యం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు, బడ్జెట్ అంచనాలు 2026-27 ఆదాయం 1784.98 లక్షలు వ్యయము 1783.22 లక్షలు ప్రవేశపెట్టి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మన్ సోమ రజిని, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిల్ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి పరురాలైన పిఓఏ పై అధికారులు చర్యలు తీసుకోవాలి

వేములపల్లి మార్చి 24 (ప్రజా దర్బార్):-వేములపల్లి మండల పరిధిలో ని లక్ష్మీదేవిగూడెం వి ఓ ఏ ముత్యాల సరిత అవినీతి చేస్తుందని ఆమెపై చర్యలు తీసుకోవాలని సంఘం సభ్యులు బుధవారం విలేకరుల సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా సంఘం సభ్యు లు మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ నెలలో కలెక్టర్ కి ఆమె అక్రమాలపై ఫిర్యాదు చేశామ న్నారు. ఈ విషయమై పిడి కి కూడా ఫిర్యాదు చేశామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జనవరి 30వ తారీఖున సిసి, ఏపిఎం, బి పి యం లు మా గ్రామానికి వచ్చి విచారణ జరిపినారు. ఈ విచారణలో విఓఏ తప్పు చేసిందని తేలినప్పటికీ సంఘం సభ్యులు అందరూ ఆమెను తొలగించాలని నిర్వహించిన సమావేశంలో చేతులెత్తామన్నారు. అదేవిధంగా తీర్మాణ పుస్తకంలో సంఘం సభ్యులు ఆమెను తొలగించాలని తీర్మానం చేసి సంతకాలు కూడా చేశామన్నారు. దీంతో విచారణకు వచ్చిన అధికారులు వివోఏఎన్ తొలగిస్తామని హామీ ఇచ్చి వెళ్లినారన్నారు. విచారణ అయిపోయిన మరుసటి రోజు నుండి ఆమెకు వ్యతిరేకంగా చేతులు లేపిన వారిపై వివోఏ ముత్యాల సరిత రాజకీయ అండదండలతో పాటు ఇన్చార్జి సిసి గోపి సహకారంతో సంఘం సభ్యురాలు అందరిని తీవ్ర పదజాలంతో దూషిస్తూ పదేపదే హెచ్చరిస్తూ కేసులు పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమె గత సుమారుగా ఆరు సంవత్సరాల నుండి సంఘం అధ్యక్షురాలుగా కొనసాగుతూ ఐకెపి సెంటర్లో పలు అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలు చూపించినప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని వాపోయారు. సంఘం సభ్యులుగా ఎన్నుకోవడం అందరి సమక్షంలో జరుగుతున్నప్పటికీ మాకు ఎటువంటి సమాచారం లేకుండా ఆమెకు



నచ్చిన వ్యక్తిని ఎటువంటి తీర్మానం లేకుండా కార్యదర్శి అని తీర్మానం బుక్కులో ఎక్కించి తీర్మాన షరతులను ఉల్లంగించిందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ ప్రజా ప్రతినిధి, సిసి గోపి అండదండలతో సభ్యులకు తెలవకుండా ప్రభుత్వం నుంచి వచ్చే కోడిపిల్లల్లను తీసుకువచ్చి సంఘం సభ్యులకు తెలవకుండా ఒక్కొక్క పిల్లను 110 రూపాయలకు అమ్ముకొని సంఘం సొమ్మును దుర్వినియోగం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ముత్యాల రవి , పడిదెల లింగయ్య రైతులు ఐకేపీ సెంటర్లో వడ్లను పోసి కాంటాలు వేయించుకొని బస్తాలు లెక్కపెట్టి దిగుమతికి పంపారన్నారు. ఈ దిగుమతి ట్రక్ సీట్లో బస్తాలు తక్కువ వచ్చాయని ఆ రైతులకు చెప్పడంతో బాధకు గురైన రైతులు వచ్చి వివోఏ ను అడగగా వారిపై అక్రమ కేసులను పెట్టి బెదిరించిన సంఘటనలు కూడా ఉన్నా యని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా వివో ఏ ముత్యాల సరితపై అధికారులు చర్యలు తీసుకొని వివోఏ గ తొలగించాలని కోరుకుంటున్నామన్నారు.

# సీఎస్ఈలో రావి దీప్తికి పీహెచ్.డీ.

పటాన్ చెరు, మార్చి 25, (ప్రజాదర్బార్): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని రావి దీప్తి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వాహనాల ఇంటర్నెట్ లోకి తెలివిగా చొరబడటాన్ని గుర్తించే వ్యవస్థ (స్మార్ట్ ఇంట్రూషన్ డిటెక్షన్ సిస్టమ్) కోసం సమర్థవంతమైన అభ్యాస-ఆధారిత విధానం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న సీఎస్ఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.హిమబిందు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ దీప్తి పరిశోధన, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంటర్నెట్ ఆఫ్ వెహికల్స్ (ఐవోవీ) పర్యావరణ వ్యవస్థలో చొరబాటు గుర్తింపు విధానాలను బలోపేతం చేయడానికి రూపొందించిన వినూత్న అభ్యాస-ఆధారిత ఫ్రేమ్ వర్కును అందిస్తుందని తెలిపారు. సైబర్ బెదిరింపులను గుర్తించడానికి, నిరోధించడానికి అధునాతన మెషిన్ లెర్నింగ్ పద్ధతులను అన్వయించడం ద్వారా అనుసంధానించిన వాహన నెట్ వర్కుల భద్రత, విశ్వసనీయత, సామర్థ్యాన్ని పెంచడం ఈ అధ్యయనం లక్ష్యమన్నారు. స్మార్ట్ ట్రాన్స్ పోర్టేషన్ సిస్టమ్ లలో సైబర్ సెక్యూరిటీ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను ఈ పరిశోధన ప్రముఖంగా ప్రస్తావిస్తోందని తెలిపారు. సురక్షితమైన, మరింత స్థితిస్థాపకంగా ఉండే తెలివైన చలనశీల మౌలిక సదుపాయాలు (మొబిలిటీ ఇన్ ఫ్రాస్టక్చర్లను)



నిర్మించడంపై విలువైన అవగాహనను కల్పిస్తుందన్నారు. డాక్టర్ దీప్తి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పరిశోధనలో, వృత్తిపరంగా ఆమె మరిన్ని విజయాలను సాధించాలని వారు అభిలషించారు.

# వాలిడేషన్ యాక్ట్ రద్దు చేయాలి




జన్నారం, మార్చి 25 (ప్రజాదర్బార్)వాలిడేషన్ యాక్ట్ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెన్షనర్లు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. జన్నారం మండలంలో తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాలిడేషన్ యాక్ట్కు వ్యతిరేకంగా బ్లాక్ డేగా పాటిస్తూ నల్ల బ్యాడ్జీలు, నల్ల చొక్కాలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కూకటి కారు బుచ్చయ్య, మండల కార్యదర్శి యాద పుల్లయ్య మాట్లాడుతూ వాలిడేషన్ యాక్ట్ దేశంలోని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల అస్తిత్వానికి ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యాక్ట్ వల్ల దేశవ్యాప్తంగా దాదాపు 92 లక్షల రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు, లక్షలాది కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటుందని పేర్కొన్నారు. అలాగే ఈ యాక్ట్ను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రాలు సమర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యకర్తలు, జన్నారం మండల యూనిట్ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ





జిన్నారం, మార్చి 25(ప్రజాదర్బార్): "చిరిగిన చొక్కా అయినా తొడుక్కో. కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో" అన్న మహనీయుడు కందుకూరి వీరేశలింగం ఆలోచనలకు ప్రేరణగా, పేద మరియు మధ్య తరగతి విద్యార్థులకు విద్యా సహాయం అందించాలనే లక్ష్యంతో సద్ది రాంరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది.మాజీ ఉప సర్పంచ్ కీ.శే. సద్ది రాంరెడ్డి గారి సేవలను స్మరించుకుంటూ ఆయన 12వ వర్ధంతి సందర్భంగా "డ్రీమ్ బిగ్ -- వర్క్ హార్డ్"నినాదంతో బుధవారం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి ప్రభుత్వ పాఠశాలలో 8, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ జనరల్ సెక్రటరీ సద్ది రిషిక్ రెడ్డి మాట్లాడుతూ, పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితులు ఇంకా ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటి విద్యార్థులకు తమ వంతు సహాయం అందించడం లక్ష్యంగా ట్రస్ట్ పనిచేస్తోందని తెలిపారు.విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రావు, ట్రస్ట్ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి, సామాజిక కార్యకర్త సద్ది రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,యువకులు,సద్ది రాం రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ కుర్మపల్లి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

చింతపల్లి, మార్చి 25 (ప్రజాదర్బార్): చింతపల్లి మండలంలోని ఎంపీపీస్ కుర్మపల్లి పాఠశాలలో 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, నాటికల ద్వారా చిన్నారులు తమ ప్రతిభను అద్భుతంగా చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యా అధికారి శ్రీ ఎన్. అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మారెడ్డి నారాయణ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీమతి రామావత్ లక్ష్మి, జెడ్ పి హెచ్ ఎస్ కుర్మపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీ పద్మాచారి, గ్రామ సర్పంచ్ శ్రీ కట్టా మహేష్, ఉప సర్పంచ్ శ్రీ పుప్పాల శ్రీశైలం పాల్గొన్నారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏం ఈ ఓ అంజయ్య మాట్లాడుతూ, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు సమన్వయంతో పాఠశాలను అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని ప్రశంసించారు. గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 37 నుంచి 87కి పెంచడం




అభినందనీయమని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన బోధన అందిస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషి ఆదర్శంగా నిలుస్తుందని కార్యక్రమంలో పలువురు ప్రశంసించారు. చివరగా, ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది.

## వైద్య ఆరోగ్యశాఖ
# ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వరంగల్ ప్రజాదర్బార్ మార్చి25: కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాలతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖిలా వరంగల్లో స్థానిక 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ ప్రారంభించినారు. డాక్టర్ హనుమకొండ సుధ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య శిబిరం నిర్వహించగా పలువురు వైద్య సేవలను పొందారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ హనుమకొండ సుధ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో పిల్లల, స్త్రీల , ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, కంటి మరియు దంత వైద్యులు పాల్గొంటున్నారని వీరి ద్వారా ప్రజలకు ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు చికిత్సలు అందిస్తారని ప్రజలు ఇందులో పాల్గొని వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. స్త్రీలకు సంబంధించిన సమస్యలు ఆర్థోపెడిక్ సమస్యలు సాధారణ ఆరోగ్య సమస్యల పైన కంటికి సంబంధించిన దంతానికి సంబంధించిన సమస్యల పైన స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్యం నిర్వహిస్తున్నామని ప్రభుత్వ ఆదేశాల ప్రకారము ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతుందని తెలిపినారు. నేడు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న 124మందికి వైద్య చికిత్సలు చేశారు. 20 మందికి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ అందిస్తున్న సేవలు పైన విస్తృతంగా ప్రజలలో అవగాహన కల్పించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీవిద్యా పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఆక్షిత, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఐశ్వర్య, జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ కార్తీక్, దంత వైద్య నిపుణులు, డాక్టర్ దివ్యరావు, ఆర్థోపెటిక్ వైద్యులు, డాక్టర్ వంశీ ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధ తల్లిదండ్రులను
# సరిగా చూసుకోని కొడుకులకు కౌన్సిలింగ్



కొండపాక (ప్రజాదర్బార్) మార్చ్ 25: వృద్ధ తల్లిదండ్రులను సరిగా చూసుకోని కొడుకులకు కౌన్సిలింగ్ ఇచ్చిన సంఘటన సిద్దిపేటలో చోటు చేసుకుంది. త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ టి. లక్ష్మీబాబు వివరాల ప్రకారం....త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పాముకుంట నర్సయ్య--ఎల్లవ్వ దంపతులకు ముగ్గురు కుమారులు యాదగిరి, కిష్టయ్య, దేవయ్య కలరు. తల్లిదండ్రులైన తమ కష్టార్జిత ఆస్తులను సమానంగా పంచి ఇచ్చినప్పటికీ, తాము సరైన పోషణ పొందడం లేదని ఈ నెల 18న సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన త్రీటౌన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీబాబు బుధవారం ముగ్గురు కుమారులు మరియు వారి భార్యలను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. సమాజంలో వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ ప్రతి కుమారుని ప్రాథమిక బాధ్యత అని, తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, వారిని వృద్ధాప్యంలో ఆదరించడం, పోషణ ఇవ్వడం, ఆరోగ్య సంరక్షణ చూడడం కుమారుల కర్తవ్యమని వివరించారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం నైతికంగా తప్పే కాకుండా చట్టపరంగానూ శిక్షార్హమని హెచ్చరించారు. కౌన్సిలింగ్ అనంతరం కుమారులు, తమ తల్లిదండ్రులను ఇకపై సక్రమంగా చూసుకుంటామని, ప్రతి నెల ఒక్కొక్కరు రూ. 1,500 చొప్పున ఖర్చులకు అందిస్తామని, అలాగే ఆరోగ్య సమస్యలు వచ్చినపుడు అందరూ కలిసి వైద్యసహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీబాబు మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ వృద్ధుల గురించి ప్రత్యేక దృష్టి సారించినందున వృద్ధులైన తల్లిదండ్రులను సరిగా చూసుకోని కొడుకుల గురించి ఫిర్యాదు చేస్తే వారికి కౌన్సిలింగ్ నిర్వహించబడునని, వృద్ధుల పట్ల గౌరవం, సంరక్షణ మన సంస్కృతిలో భాగమని, ప్రతి కుటుంబం దీనిని కచ్చితంగా పాటించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి ఖమ్మంపల్లి గ్రామానికి స్వయంగా వెళ్లి వృద్ధ దంపతుల పరిస్థితిని పరిశీలిస్తానని తెలిపారు. ఇన్స్పెక్టర్ జోక్యంతో కుటుంబ వివాదం సఖ్యతగా పపరిష్కారమవడంతో వృద్ధ దంపతులు పోలీసుల సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## సెట్విన్ కేంద్రాన్ని పరిశీలించిన
# మంత్రి సతీమణి వాకిటి లలిత..



మక్తల్ మార్చి 25 ప్రజా దర్బార్ మక్తల్ తెలంగాణ రాష్ట్ర పాడి పశు సంవర్ధక డెయిరీ క్రీడా మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో తన సొంత నిధుల నుంచి మక్తల్ నియోజకవర్గం లో పూర్తి ఉచితంగా సెట్విన్ వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ను ఏర్పాటు చేయగా... కంప్యూటర్ టైలరింగ్ మగ్గం వర్క్ బ్యూటీషియన్ కోర్సులలో 240 మంది విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత సూచించారు. బుధవారం మక్తల్ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న సెట్విన్ కేంద్రంను వాకిటి లలిత సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆమెకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం కంప్యూటర్, టైలరింగ్, జర్దోసి మగ్గం వర్క్, బ్యూటీషియన్ కోర్సులలో ఉచితంగా శిక్షణ పొందుతున్న 240 మంది విద్యార్థులను స్వయంగా కలుసుకొని అందుతున్న శిక్షణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి ఉచిత నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా వాకిటి లలిత మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతం నుంచి మహిళలు స్వయం ఉపాధి పొందేందుకుగాను వివిధ విభాగాల్లో మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో ఉచిత శిక్షణను అందిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు నెలల పాటు శిక్షణ అందించి హైదరాబాద్ సెట్విన్ కేంద్రం చే పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ సర్టిఫికెట్ అందిస్తామని, దీంతో పాటు ఉపాధి పొందేందుకు బ్యాంకు రుణాలు సైతం అందిస్తుందని భరోసా ఇచ్చారు. విద్యార్థులు ఆయా రంగాల్లో రాణించి, స్వయం ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా సెట్విన్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, మక్తల్ సెట్విన్ ట్రెయినర్లు తిమ్మన్న, వీరమ్మ, స్వప్న ,ఫర్హానా, సిబ్బంది ప్రవీణ్, లక్ష్మీ, స్థానిక వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీ విద్య నిరంజన్ గౌడ్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కారి రవి కుమార్, మార్కెట్ డైరెక్టర్ శాలంబిన్ ఉమర్, నాయకులు నాగరాజు, పూజ శివ, ఓబులేష్ ,కల్లూరి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఇసుక దుర్వినియోగం
# చేస్తే కఠిన చర్యలు: కలెక్టర్ హరిత హెచ్చరిక

జైనూర్,కెరమెరి,ప్రజా దర్బార్ న్యూస్,మార్చ్ 25:జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను ఇతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హరిత స్పష్టం చేశారు.బుధవారం కెరమెరి మండలంలోని అనార్‌పల్లి ఎక్స్ రోడ్డు వద్ద భారీగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను కలెక్టర్ స్వయంగా ఆపి తనిఖీ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్ల వద్ద ఉన్న రసీదులను పరిశీలిస్తూ ఇసుక ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వెంటనే ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, జైనూర్ మరియు కెరమెరి తహసీల్దారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి, రసీదులపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ఆదేశించారు. అనుమతి లేకుండా ఇసుకను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం ఇసుకను పూర్తిగా ఉచితంగా అందిస్తోందని, ఈ సదుపాయాన్ని దుర్వినియోగం చేస్తే సంబంధిత ట్రాక్టర్ యజమానులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# కాంగ్రెస్‌కు జీవన్ రెడ్డి రాజీనామా
## --ఆద్యంతం ఉద్వేగభరితం --కార్యకర్తల కన్నీటి వీడ్కోలు





జగిత్యాల,మార్చి 25,(ప్రజాధర్బార్) నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం కొనసాగించిన సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి పార్టీకి రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో సంచలనం రేపింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశం పూర్తిగా భావోద్వేగాలతో నిండిపోయింది.ఇంకా ఎంతకాలం అవమానాలు, మానసిక క్షోభ భరించాలి అంటూ జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విధి లేని పరిస్థితుల్లోనే ఈ నిర్ణయం తీసుకున్నాను అని తెలిపారు. లికార్యకర్తల కన్నీటి మద్దతులి జీవన్ రెడ్డి నిర్ణయాన్ని మద్దతుగా కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చారు.జీవన్ రెడ్డి వెంటే ఉంటాం అంటూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు.చాలామంది కార్యకర్తలు కన్నీరు పెట్టుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ఇందిరా భవన్ నుండి స్థానిక జంబి హనుమాన్ ఆలయం వరకు కాలినడకన వెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం బండారి గార్డెన్ వరకు ర్యాలీగా తరలివెళ్లారు. ల40 ఏళ్ల రాజకీయ ప్రయాణంలి 1984లో కాంగ్రెస్ పార్టీలో చేరిన జీవన్ రెడ్డి.1996 ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం కెసిఆర్‌పై పార్లమెంట్ ఉప ఎన్నికల్లో పోటీ 2014లో ఉత్తర తెలంగాణలో ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యే 2019లో ఎమ్మెల్సీగా గెలిచి శాసన మండలిలో పోరాటం గెలుపోటములు సహజం కానీ కార్యకర్తల గౌరవం కాపాడాలి అని ఆయన పేర్కొన్నారు. పార్టీపై తీవ్ర విమర్శలు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.కార్యకర్తల హక్కులు దెబ్బతిన్నాయని విమర్శ హామీలు అమలు కాలేదని ఆరోపణ మార్కెట్ కమిటీ నియామకాలలో అన్యాయం జరిగిందని పేర్కొన్నారు కార్యకర్త హత్యపై ప్రభుత్వం స్పందించలేదని ఆవేదన కార్యకర్తలకు అండగా నిలవకపోతే పార్టీలో ఎలా కొనసాగాలి? అని ప్రశ్నించారు. ఆత్మగౌరవం కోసం రాజీనామా పదవులు కాదు... ఆత్మగౌరవమే ముఖ్యం అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ వయసులో బయటకు వెళ్లాలని లేదు... కానీ అవమానాలను భరించలేక స్వేచ్ఛ కోరుకుంటున్నాను అని అన్నారు. భారీగా రాజీనామాలు జీవన్ రెడ్డి వెంటనే అనేక మంది నాయకులు, కార్యకర్తలు రాజీనామా చేశారు మండల అధ్యక్షులు సర్పంచులు, కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా నేతలు ఫిషరీస్ సంఘం నాయకులు వందలాది మంది పార్టీ సభ్యత్వాన్ని వీడినట్లు సమాచారం. మిగిలిన కాలంలో హక్కుల కోసం పోరాటం చేద్దాం అంటూ జీవన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జగిత్యాలను జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొస్తా అని ధీమా వ్యక్తం చేశారు. ఈ రాజీనామా జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద దెబ్బగా మారే అవకాశముంది.కార్యకర్తలలో అసంతృప్తి పెరగడం, భారీగా రాజీనామాలు చోటుచేసుకోవడం పార్టీ భవిష్యత్తుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

## టూరిజం హబ్ గా
# భూదాన్ పోచంపల్లి అభివృద్ధి :జిల్లా కలెక్టర్



భూదాన్ పోచంపల్లి మార్చి 25 (ప్రజాదర్బార్) పోచంపల్లి చేనేతకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్న నేపథ్యంలో, ఈ ప్రాంతాన్ని చేనేత వస్త్ర వ్యాపారం మరియు టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయడానికి అనేక అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం పోచంపల్లి మండల కేంద్రంలో టూరిజం పార్క్ మరియు చేనేత వృత్తిదారుల ఇండ్లను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మానేజ్మెంట్ టీం తో కలసి పరిశీలించారు. పోచంపల్లి చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను హెచ్ఎండిఏ అధికారులతో సమీక్షించి అక్కడ జరిగే పనులను త్వరత్వరత్తిన పూర్తి చేయాలని టూరిజం పరంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు తదుపరి పోచంపల్లి చేనేత సహకార సంఘం సందర్శించి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు. చేనేత కార్మికులతో ముఖా ముఖి మాట్లాడి చేనేత కార్మికుల సంక్షేమం, వారి స్థితిగతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో కలిసి ప్రాంతంలోని ప్రస్తుత పరిస్థితులను సమీక్షిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలపై కీలక సూచనలు చేశారు.టూరిజం మరియు చేనేత రంగాల అభివృద్ధి ఒకదానికొకటి అనుసంధానమై ఉండేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. మార్కెటింగ్ సదుపాయాలను విస్తరించాలని సూచించారు. పోచంపల్లిని టూరిజం మరియు చేనేత కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం పోచంపల్లి మండలం లోని జాలాల్పూర్ గ్రామంలో ఉన్న స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థలో విద్యార్థులకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నైపుణ్యాభివృద్ధి కోర్సులపై శిక్షణ ఎలా అందిస్తున్నారో తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. చేనేత రంగానికి సంబంధించిన నూతన డిజైన్లు రూపొందించుటకు ఔత్సాహిక చేనేత కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటుకు సంబంధించి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. తదుపరి పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామంలోని అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను, లేక్ వ్యూ పార్క్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో జిల్లా చేనేత శాఖ ఏ.డి ఎ.శ్రీనివాస రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, తాసిల్దారు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్,జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని
# సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ ప్రజాదర్బార్ మార్చి25: ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్‌టాప్‌లపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. బుధవారం వరంగల్ కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ (తిగిరెడ్కో) ఆధ్వర్యంలో, జిల్లాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార వాహనాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఒక కిలోవాట్ సోలార్ ప్యానెల్‌కు రూ. 30 వేలు, రెండు కిలోవాట్లకు రూ. 60 వేలు, మూడు కిలోవాట్లు మరియు అంతకంటే ఎక్కువ సామర్థ్యం గల ప్లాంట్లకు రూ. 78 వేల వరకు రాయితీ లభిస్తుందని తెలిపారు. గృహ వినియోగదారులు ఈ పథకం ద్వారా తమ విద్యుత్ అవసరాలను తీర్చుకోవడంతో పాటు, మిగిలిన విద్యుత్తును పవర్ గ్రిడ్‌కు అందజేసి అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ పథకంపై విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రచార వాహనాన్ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. అలాగే మహిళా సమాఖ్యల ద్వారా కూడా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, టిజిరెడ్ కో జిల్లా మేనేజర్ రాజేందర్, ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్ యాదవ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన హజ్ యాత్రికుల
# వైద్య పరీక్షల టీకాలు హజ్ సొసైటీ అధ్యక్షులు షేక్ అహ్మద్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 25 (ప్రజా దర్బార్)నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆసుపత్రిలో బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళుతున్న వారికి వైద్య పరీక్షలతో పాటు టీకా శిబిరం నిర్వహించినట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ తెలిపారు. హజ్ యాత్రకు సంబంధించిన నిబంధనలు పాటిస్తూ తమ యాత్రను విజయవంతంగా ముందుకు సాగే విధంగా ప్రతి ఒక్క హజ్ యాత్రికుడు సహకరించాలని జిల్లా అధ్యక్షులు ఫరీద్ అహ్మద్ కోరారు.జిల్లా జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, జిల్లా జిల్లా ఇమ్యునైజేషన్ డాక్టర్ సురేష్ బాబు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్ నాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్ ఓరుగంటి శ్రీనివాసులు, డాక్టర్ సూర్య నారాయణ, ఆర్ఎంఓ డాక్టర్ అజీమ్ తదితరుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలతో పాటు వ్యాక్సినేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శిబిరంలో నాగర్ కర్నూల్ జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న 9 మందికి వైద్య పరీక్షలతో పాటు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హజిత్ సొసైటీ జిల్లా కార్యదర్శి అల్హాజ్ మహమ్మద్ ఇబ్రహీం, ఉపాధ్యక్షులు షంషీర్ ఖాన్, యూసుఫ్ గిలిమి , అబ్దుల్ హక్, ప్రచార కార్యదర్శి షేక్ నూరుల్ హక్, సభ్యులు సయ్యద్, ఎజాజ్ నక్షబంది వల్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేన్‌నగర్‌లో అతి పురాతనమైన శ్రీరాము డి ఆలయం...



జహీరాబాద్ మార్చ్ 25 (ప్రజాదర్బార్)న్యాల్కల్ మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామ శివారులోని పురాతన శ్రీరామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఏడు రోజులుగా కొనసాగుతున్న సప్తహ భజన కార్యక్రమం చివరి దశకు చేరుకోగ గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో భజనలు, హరినామ సంకీర్తనలు నిర్వహిస్తున్నారు. చివరి రోజు ముఖ్య అతిథిగా అంబదాస్ మహారాజ్ పాల్గొని సప్తహ భజన ముగింపు కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. ఈ ఆలయానికి విశేష చారిత్రక ప్రాధాన్యం ఉందని, శ్రీ రాములు వనవాసానికి వెళ్లే ముందు ఇక్కడ బస చేశారని, ఆయన పాదచిహ్నాలు శివలింగం ఉన్నాయని గ్రామ పూర్వీకులు చెబుతున్నారు. మంజీర నది సమీపంలో ఉన్న ఈ ఆలయాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం



రాయికోడ్, మార్చి25(ప్రజా దర్బార్) రాయికోడ్ మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ లలిత కోటి పార్థివ లింగేశ్వర ఆలయ 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్వామివారికి కల్యాణోత్సవం సహస్ర దంపతుల పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి ఆలయ అర్చకులచే అభిషేకం బిల్వార్చన రుద్రాభిషేకం గణపతి హోమం వేదమంత్రోత్సవం నిర్వహించారు. 1116 మంది దంపతులచే సహస్ర దంపతీ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అర్చకులు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దంపతుల పూజకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర హైదరాబాద్ ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు తరలివచ్చారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు ఎస్కే పాటిల్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఇబ్బందులకు చెక్



జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, మార్చ్ 25: మండలంలోని గౌరీ కోలాం గూడ గ్రామపంచాయతీకి వెళ్లే ప్రధాన రహదారిపై లెండిగూడ సమీపంలో ఉన్న లో లెవల్ ఏటవాలు వంతెనను జిల్లా కలెక్టర్ హరిత ప్రత్యక్షంగా పరిశీలించారు. వంతెన పరిస్థితి,ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షా కాలంలో వరద నీరు వంతెనపై నుంచి ప్రవహించడం వల్ల గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని ఎంపిడివో సుధాకర్ రెడ్డి కలెక్టర్‌కు వివరించారు. ఈ సమస్య కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ హరిత, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలు లేదా ఇతర ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజల భద్రత,సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపివో భూక్యా శశికుమార్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

మాడ్గుల మార్చి 25(ప్రజాదర్బార్) మాడుగుల మండలంలోని నల్లచెరువు గ్రామంలో ఉప్పల రాములు చనిపోయిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కట్ట. జయమ్మయాదయ్య, మాజీ సర్పంచ్ రెడ్డి మాలతీ కృష్ణరెడ్డి, ఉపసర్పంచ్ రాసిక లలిత మల్లయ్య, వార్డుమెంబర్స్. మరియు మాజీ వార్డు నంబర్లు నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.



# మండలంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పర్యటన...

కారేపల్లి, ప్రజాదర్బార్ మా ర్చ్ 25 సింగరేణి మండలం లో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు బుధవారం ఆయా గ్రామాల్లో పర్యటించరు. సింగరేణి మండలంలోని జైత్రం తండా, తవిసిబోడు,పాటిమీద గుంపు,విశ్వనాథపల్లి గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలు, అనారోగ్యానికి గురైన వారిని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పరామర్శించారు. జైత్రాంతం గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు పిప్పల్ల సుభద్ర ఇటీవల మరణించడంతో దశదినకర్మలకు హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ పోడు భూములు, కూలి, మహిళా పోరాటాల్లో కీలక పాత్ర పోషించిన పిప్పళ్ళ సుభద్ర జీవితం ఎంతో ఆదర్శమని కొనియాడారు. మహిళా ఉద్యమాల్లో మహిళలను కూడగట్టి చైతన్యపరిచి ఉద్యమాలు నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారని స్వయంగా సుభద్ర ఉద్యమాలలో పాల్గొనడమే కాకుండా పార్టీ సీనియర్ నాయకులు పిప్పళ్ళ కృష్ణ కు ఉద్యమ సహకారం అందించారని పేర్కొన్నారు. జీవితాంతం కమ్యూనిస్టుగా జీవించిన సుభద్ర బతుకు ధన్యమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అమెరికన్ సామ్రాజ్యవాదంతో చెలరేగుతున్న యుద్ధాలు అవి ప్రజలపై చూపుతున్న ప్రభావాలు మించి ప్రజలను కాపాడటానికి, చైతన్య పరచే ఆవశ్యకత ఎంతో ఉన్నప్పటికీ సుభద్ర లేని లోటు తీర్చలేనిదని సుభద్ర స్ఫూర్తితో కుటుంబము ప్రజలు చైతన్యంతో పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. తవిసి బోడులో ఇటీవల మరణించిన పార్టీ సీనియర్ నాయకులు




రేమల బిక్షం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విశ్వనాథ పల్లి గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు వడ్డే అజయ్ బాబు, పాటి మీద గుంపు గ్రామంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు సూరబాక ధనమ్మ, పార్టీ సభ్యులు గుగులోతు మోత గుండె ఆపరేషన్ జరగడంతో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ,కొండబోయిన నాగేశ్వరరావు, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, పార్టీ సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య,రేమల్ల వీరస్వామి, రేమల్ల బాబు, బానోత్ కిషన్, నునవత్ వెంకన్న, రవి, ధరావత్ విజయ్, పిప్పల కృష్ణ, పిప్పల రణదీవే, సురభాక సరవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు అరుదైన గౌరవం

మేళ్లచెరువు మార్చి 25 ప్రజా దర్బార్‌మేళ్లచెరువు మండల పరిధిలోనిమై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ రెండు ప్రతిష్టాత్మక అవార్డులను హైదరాబాదులో జరిగిన హైదరాబాద్, ఫోరమ్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో 24 మార్చి 2026న నిర్వహించిన 1వ ఎడిషన్ క్వాలిటీ సర్కిల్ అవార్డుల్లో మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ రెండు ప్రతిష్టాత్మక అవార్డులను సాధించింది. సేఫ్టీ ఇనోవేషన్ కైజెన్ ఇనిషియేటివ్స్ అనే కేస్ స్టడీ ప్రజెంటేషన్కు ఎక్సెలెంట్ అవార్డు బెస్ట్ సేఫ్ కాంట్రాక్టర్ అవార్డ్ రోల్ ఆఫ్ సేఫ్టీ కమిటీస్ సేఫ్టీ సర్కిల్స్ అనే కేస్ స్టడీ ప్రజెంటేషన్కు విభాగాలలో అవార్డులు వచ్చినవి. సంస్థ నుంచి పాల్గొన్నటువంటి టీం మెంబెర్స్ ఈ అవార్డులను అందుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు తమ సంస్థకు వచ్చినందుకు యూనిట్ హెడ్, ఎన్. శ్రీనివాసరావు ప్రజెంటేషన్లలో పాల్గొన్న టీమ్ మెంబెర్స్కు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సున్నా హాని పనిచేసే ప్రదేశాన్ని సృష్టించడంలో మా నిరంతర ప్రయత్నాలు, ఉద్యోగుల భాగస్వామ్యాన్ని ఈ గుర్తింపు ప్రతిబింబిస్తుందిఅని ఆయన పేర్కొన్నారు




# ప్రయాణికుల భద్రతే డ్రైవర్ల ప్రథమ కర్తవ్యం

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: సీపీ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ నేర విభాగం(ప్రజాదర్బార్ ప్రతినిధి)25మార్చి: కమిషనరేట్ పరిధిలో రహదారి ప్రమాదాల నివారణ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా కాజీపేట రైల్వే ఆడిటోరియంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే ఆటో డ్రైవర్ల ప్రధాన బాధ్యతని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు



సహకరించాలని కోరారు. ఈ నెల 31 వరకు కొనసాగే ఈ ప్రత్యేక అవగాహన డ్రైవ్‌ను డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు వెంకన్న, సీతారెడ్డి, సుజాత, కాజీపేట ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీలత రెడ్డి



గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 25 (ప్రజా దర్బార్ ): నేడు శ్రీలత రెడ్డి మల్లకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవి బాధ్యతలుచేపట్టడంజరిగింది .ఇ మె గతంలో హైదరాబాదులోని ఎం ఏ ఎం ప్రభుత్వ జూనియర్ కళా శాలలో కెమిస్ట్రీ జూనియర్ లెక్చ రర్ గా ఉంటూ ఇటీవల పదోన్నతి పొంది మల్దకల్ ప్రభుత్వ జూనియ ర్ కళాశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా రావడం జరిగింది . ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మల్దకల్ జూనియర్ కళాశాలకు రావడం సంతోషంగా ఉందని తెలియజేస్తూ తిమ్మప్ప స్వామి దీవెనలతో,ప్రభుత్వ సహకారం, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, అధ్యా పకుల సహకారంతో ఈ కళాశాల అభివృద్ధికి శాయ శక్తుల ప్రయత్నిస్తానని తెలియజేశారు .కావున విద్యా ర్థులు మరియు తల్లిదండ్రులు కూడా కళాశాల అభి వృద్ధి కొరకు సహకారం అందించాలని కోరడం జరిగింది .నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకుని ఆశీస్సులు పొందడం జరిగింది ఈ సందర్భం గా వారికి ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు గారు శేష వస్త్రంతో సత్క రిం చడం జరిగింది వారికి కళాశాల పూర్వపు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కృష్ణ మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా ధికారి హృదయరాజు మరి యు అధ్యాపకులు, అధ్యా పకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలియ జేయడం జరి గింది.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి

నాగర్ ర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 25 (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని నడింపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్జునయ్య పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్.టి.యు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ మురళి,కొత్త శ్రీధర్ రావులతో కలిసి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వడ్డే హనుమంత రెడ్డి మాట్లాడినారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెల్లించవలసిన జిపిఎఫ్, ఆరోగ్య బీమా,మెడికల్ బిల్లులను సంవత్సరాలుగా ఆపడం ప్రభుత్వానికి మంచిది కాదని వెంటనే చెల్లించి వారిని ఆదుకోవాలని అన్నారు. రెండవ పి.ఆర్.సిని ప్రకటించి అమలు చేయాలని, పర్యవేక్షక పోస్టులైన ఎంఈఓ,డిప్యూటీ డీఈవో,డైట్ లెక్చరర్ ఖాళీలను భర్తీ చేయాలని వారు అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో అచ్చంపేట మండల అధ్యక్ష




కార్యదర్శులు నారాయణ గౌడ్,భాస్కర్, వివిధ మండలాల నాయకులు చంద్రశేఖర్, విష్ణు,నరేందర్ రెడ్డి, ప్రవీణ్,శ్రీకాంత్, రాజు, కృష్ణయ్య,శ్రీనివాస్, ఈశ్వర్,బ్రహ్మేంద్ర యాదవ్,సృజన,కవిత, పాల్గొన్నారు.

# పదిలో వంద శాతం ఫలితాలే లక్ష్యంగా పని చేయాలి



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (కురవి) మార్చి 25 (ప్రజాదర్బార్): పదవ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కృషి చేయాలని ట్రైబల్ వెల్ఫేర్ డిడి దేశీ రామ్ నాయక్ అన్నారు. బుధవారం కురవి బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏ టీ డీ వో లు, పి ఎం ఆర్ సి స్టాఫ్, హెడ్మాస్టర్ లు హాస్టల్ వెల్ఫేట్ ఆఫీసర్లు మరియు ఎస్ సి ఆర్ పీ లతో కురవి బాలికల హాస్టల్ కురవిలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మాట్లాడుతూ, పదవ తరగతిలో 100 శాతం ఫలితాలే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలనీ, వసతి గృహాలలో మెనూ తప్పకుండా అమలు చేయాలనీ, ప్రతి రికార్డులు రిజిస్టర్లు ప్రతిరోజు నమోదు చేసుకోవాలని సూచించారు. ముందస్తుగా బడిబాట కోసం హెడ్మాస్టర్లు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు తగిన ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మరియు మహబూబాబాద్ ఏ టి డి వో లు ఆర్. భాస్కర్, ఉపేందర్ లు, ఏ సి యం వో డి. రాములు జిసిడిఓ కే .విజయ డిప్యూటీ డియివో సారయ్య, స్థానిక హెచ్ యం బాబు, వార్డెన్ యం. సునీత, డిఆర్పి శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ సోమని, హెడ్మాస్టర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు మరియు ఎస్ సి ఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ కళ్యాణానికి ముస్తాబైన రామాలయాలు



మంగపేట, మార్చి 25 (ప్రజాదర్బార్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని పలు గ్రామాలలో వెలిసియున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాలతో పాటు ఆంజనేయ స్వామి ఆలయాలు, ప్రాణ కుడలీలు ఈనెల 27 న జరిగే శ్రీరామనవమి వేడుకలకు అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. నిర్వాహకులు పలు రకాల రంగులతో ఆలయాలను ముస్తాబు చేసి మూలవిరాట్లను సుందరంగా అలంకరించారు. మంగపేట, కమలాపురం, జస్ట్ నరసాపురం, చెరుపల్లి, తిమ్మంపేట, మల్లూరు, నరసింహ సాగర్, పూరేడుపల్లి, బుచ్చంపేట, కొత్త మల్లూరు, చుంచుపల్లి, పాలాయిగూడెం, వాడగూడెం, రమణక్కపేట, రాజుపేట, దేవనగరం, కత్తి గూడెం, బ్రాహ్మణ పెల్లి, దోమేడ, రామచంద్రుని పేట, అకినపల్లి మల్లారం, కోమటిపల్లి తదితర గ్రామాల్లో నిర్వాహకులు ఉత్సవ కమిటీలు ఆలయ కమిటీలు సకలహంగులతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీరామనవమికి ఆలయాలు సిద్ధం చేయడంతో ప్రజలు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని తిలకించుటకు సిద్ధమయ్యారు.

# కంబాపూర్ గ్రామంలో ఘనంగా విగ్రహాల ఊరేగింపు

నిజాంసాగర్ (జుక్కల్) మార్చి 25, ప్రజాదర్బార్: పిట్లం మండలంలోని కంబాపూర్ గ్రామంలో బుధవారం రామాలయంలో శ్రీ సీతారామ లక్ష్మణ దేవతల విగ్రహాల పున ప్రతిష్టాపన చేసేందుకు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహాలను భాజా భజంత్రీలతో ఘనంగా ఊరేగించారు. రామాలయం వద్ద పురోహితులు గురునాథ్, ఓం పంతులు ఆధ్వర్యంలో యజ్ఞం కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజాలు ఘనంగా నిర్వహించారు. రామాలయం వద్ద గురువారం ధాన్యం పూజ, శుక్రవారం విగ్రహాలను పున: ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత శ్రావన్ దేశాయ్, భక్తులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ పట్టణంలో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలి..!

హుస్నాబాద్ మార్చి 25 ప్రజాదర్బార్ హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో 8వ వార్డులోని హనుమాన్ ఆలయం వద్ద చెత్త విభజనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చెత్తను తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తగా వేరుచేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని, బహిరంగ ప్రదేశాలలో, డ్రైనేజీ లలో చెత్తను వేయకూడదని, పొడి చెత్తను రీసైకిలింగ్ సెంటర్ కి, తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారుచేసి మొక్కలకు వాడుకోవచ్చని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ అవ్వాలని వాడకూడదని,మెప్మా ఆధ్వర్యంలో ఉన్న స్టీల్ బ్యాంకులను వాడుకోవాలని, ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలను, చెత్త వేరు చేయడం వల్ల కలిగే లాభాలను వార్డ్ ప్రజలకు తెలియజేయడం జరిగింది. పట్టణ ప్రజలందరూ కూడా స్వచ్ఛతకు సహకరించాలని, స్వచ్ఛతలో భాగస్వామ్యులై హుస్నాబాద్ పట్టణాన్ని ఆరోగ్యకరమైన పట్టణంగా తయారు చేయాలని తెలియజేయడం జరిగింది. అనంతరం పురపాలక సంఘ ఆధ్వర్యంలో తయారుచేసిన సేంద్రియ ఎరువును వార్డ్ ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చి త్తారి పద్మ, పర్యావరణాధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్ వార్డ్ ఆర్ పి , బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్,జవాన్ ప్రభాకర్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


# ఆగని షైన్ హై స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ వేధింపులు

## - ఉపాధ్యాయులకు స్పీడ్ పోస్ట్ ద్వారా తొలగిస్తున్నట్లు లేఖలు
## - లేఖలను తిరస్కరించిన బాధిత ఉపాధ్యాయులు
## - మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు

**బోనకల్, మార్చి 25 ప్రజా దర్బార్ ప్రతినిధి** తాము షైన్ హై స్కూల్ యాజమాన్యం నుంచి వేధింపులు తాళలేక బయటకు వచ్చిన తర్వాత కూడా తమపై కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ఇంకా వేధింపులకు గురి చేస్తూనే ఉన్నారని బాధిత ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బుధవారం మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధిత ఉపాధ్యాయులు పుచ్చకాయల నాగేశ్వరరావు, ఆర్ వాణి శైలజ, పి శ్రీదేవి, పి ఎస్ ఎన్ మల్లేశ్వరి మల్లేశ్వరి, సిహెచ్ వెంకటేశ్వర్లు, షేక్ షాజహాన్ బి, షేక్ సైదాబీ, పి తిరుపతమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో గల షైన్ హైస్కూల్ నందు అనేక సంవత్సరాలుగా తాము ఉపాధ్యాయులుగా పని చేస్తున్నామని తెలిపారు. నెల నెల జీతాల సక్రమంగా ఇవ్వకపోవడంతో పాటు తమను మానసికంగా వేధింపులకు గురి చేయటంతో ఈనెల 17వ తేదీ నుంచి తాము పాఠశాలకు వెళ్ళటం మానేశామని తెలిపారు. ఈ క్రమంలో కరస్పాండెంట్ అన్సర్ పాషా, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా మా పాఠశాల నుంచి మమ్మల్ని అందరినీ తొలగించామని, వీరిని ఏ పాఠశాల యాజమాన్యం తీసుకోవద్దని రెండు రోజులుగా పోస్టింగులు పెడుతున్నారని మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మేము ఏ పాఠశాలలో చేరకుండా, మమ్మలను ఏ పాఠశాల ఉపాధ్యాయులుగా చేర్చుకోకుండా మా మనోభావాలను దెబ్బతీస్తూ సోషల్ మీడియా ద్వారా పోస్టింగులు పెడుతూ మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. పరోక్షంగా సమాజంలో మా మనోభావాలను దెబ్బతీస్తూ, మా పరువుని బజారుకు ఈడుస్తూ మాకు ఉపాధి దొరకకుండా మాపై కక్ష సాధింపు చర్యలు చేపడుతూ, మాపై దుష్ప్రచారం చేస్తూ అవమానపరుస్తున్నారని వారు తెలిపారు. దాదాపు అన్ని ప్రైవేటు పాఠశాలలకు తమను తీసుకోవద్దని సోషల్ మీడియా ద్వారా కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ పోస్టింగులు పెట్టడం పట్ల తమ మనోభావాలు దెబ్బతింటున్నాయని తెలిపారు.సోషల్ మీడియాలో షైన్ స్కూల్ యాజమాన్యం పెట్టిన పోస్టింగులపై తాము మండల విద్యాశాఖ అధికారికి వారిపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. షైన్ హై స్కూల్ యాజమాన్యం తమకు ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వద్దని పోస్టింగులు పెట్టడంతో తమను మానసికంగా వేధింపులకు గురి చేయడమేనని వారు తెలిపారు. తాము చేసిన ఫిర్యాదుకు మండల విద్యాశాఖ అధికారి స్పందించి తగు విచారణ నిర్వహిస్తామని హామీ ఇచ్చినటువంటి తెలిపారు.

**ఎంఈఓ దామాల పుల్లయ్య వివరణ:**
షైన్ హై స్కూల్ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపై తనకు కొంతమంది ఉపాధ్యాయులు ఫిర్యాదు చేశారని, ఆ ఫిర్యాదు ఆధారంగా విచారణ నిర్వహించానని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య తెలిపారు. అదేవిధంగా బుధవారం ఇచ్చిన ఫిర్యాదు పై కూడా విచారణ నిర్వహించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు సమగ్ర విచారణ జరిపి విచారణ నివేదికను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ కి అందజేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకొని ఉన్నట్లు ఆయన తెలిపారు.








## మెనూ ప్రకారం భోజనం అందించాలి



**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 25(ప్రజాదర్బార్)**విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తాసిల్దార్ రవికుమార్ అన్నారు .బుధవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని ఎస్టీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనానికి ఉపయోగించే బియ్యాన్ని, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న విధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, లేనిచో తగిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జహంగీర్, హాస్టల్ వార్డెన్ స్వరాజ్యం, విద్యార్థులు పాల్గొన్నారు

## రహదారిపై మొక్కలు నాటిన సారపాక సర్పంచ్



**బూర్గంపాడు ప్రజాదర్బార్ మార్చి 25**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ బుధవారం నాడుసారపాక ప్రధాన రహదారి వెంబడి చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిషోర్ నాయక్ తో పాటు ఉప సర్పంచ్ కన్నదారి, రమేష్ ఈవో మహేష్, వార్డ్ మెంబర్ మువ్వా వెంకటేశ్వర్లు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

# బ్యాంకర్లు ప్రభుత్వ పథకాల గ్రౌండింగ్ లక్ష్యాలను పూర్తి చేయాలి - కలెక్టర్

**నల్లగొండ మార్చి 25 (ప్రజా దర్బార్)**ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ఉన్నందున బ్యాంకుల అనుసంధానంతో అమలు చేస్తున్న ప్రభుత్వ ప్రాధామ్య పథకాల తో పాటు, అన్ని పథకాల గ్రౌండింగ్ లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఐఏఎస్ కోరారు.బుధవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సెప్టెంబర్,డిసెంబర్ 2025 త్రైమాసిక లక్ష్యాల సాధనపై బ్యాంకుల నియంత్రణ అధికారులు,జిల్లా అధికారులతో సమీక్షించారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని ప్రజల అభివృద్ధికై ప్రభుత్వం పలు పథకాలను బ్యాంకుల సహకారంతో అమలు చేస్తున్నదని, ప్రత్యేకించి వ్యవసాయ రుణాలు,చిన్న మధ్యతరగతి ఔత్సాహిక వేత్తలకు ఇచ్చే రుణాలు, టర్మ్ లోన్లు, డి ఆర్ డి ఏ, మెప్మా, ఎస్సి, ఎస్టీ,బీసీ కార్పొరేషన్ల ద్వారా అందించే తదితర రుణాల గ్రౌండింగ్ విషయంలో నిర్దేశించిన లక్ష్యాలు పూర్తిచేయాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని, పై అన్ని అంశాలపై బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు వాటిని సాధించాలని కోరారు.ఈ ఆర్థిక సంవత్సరం లో మిగిలిపోయిన వ్యవసాయ రుణాలతో పాటు, ప్రాధాన్యత రంగాలైన గృహ నిర్మాణం,విద్య రుణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ కోరారు.చిన్న ,మధ్య తరహా ఔత్సాహిక వ్యాపారవేత్తలకు ఇచ్చే రుణాల విషయంలో అన్ని బ్యాంకులు వారి లక్ష్యాల సాధనను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లాంటి బ్యాంకులు విద్యా రుణాలపై దృష్టి సారించాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా అమలు చేసే బ్యాంకు లింకేజీ, మెప్మా ,సెర్ప్, ఎస్సీ ,ఎస్టీ, బీసీ తదితర కార్పొరేషన్ల ద్వారా అమలు చేసే పథకాలపై కూడా బ్యాంకర్లు ఈ నెల 30 లోపు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా నాబార్డ్ ఆధ్వర్యంలో 2026 -27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 16,861 కోట్ల రూపాయల తో రూపొందించిన "సామర్థ్య ఆధారిత రుణ ప్రణాళిక" (పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2026- 27) ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఆర్బిఐ ఎల్డిఓ గోమతి, నాబార్డ్ డిడిఎమ్ వినయ్, నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ శంకర్ రావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, బ్యాంకుల నియంత్రణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిని చేనేత--టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తాం

## -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 25** :దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన పోచంపల్లి చేనేతను ఆధారంగా చేసుకుని ఈ ప్రాంతాన్ని చేనేత వస్త్ర వ్యాపారం,టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.బుధవారం పోచంపల్లి మండల కేంద్రంలో టూరిజం పార్క్, చేనేత కార్మికుల నివాసాలను నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్ మెంట్ బృందంతో కలిసి ఆయన పరిశీలించారు.చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను హెచ్ఎండిఏ అధికారులతో సమీక్షించి,పనులను వేగవంతం చేసి టూరిజం పరంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు.అనంతరం చేనేత సహకార సంఘాన్ని సందర్శించి ఇక్కత్ ఉత్పత్తులను పరిశీలించారు.చేనేత కార్మికులతో ముఖాముఖి సమావేశమై వారి సంక్షేమం,సమస్యలను తెలుసుకున్నారు.టూరిజం--చేనేత రంగాలు పరస్పరం అనుసంధానమయ్యేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ,మార్కెటింగ్ సదుపాయాలను విస్తరించాలని సూచించారు.తదుపరి
జలాల్ పూర్‌లోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థను సందర్శించి,విద్యార్థులకు అందుతున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు .శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు పెంపొందించు కోవాలని విద్యార్థులకు సూచించారు.చేనేత రంగంలో కొత్త డిజైన్లకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు .అనంతరం జలాల్‌పూర్‌లోని అర్బన్ ఫారెస్ట్ పార్క్, లేక్ వ్యూ పార్క్‌లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చేనేత శాఖ ఏడి ఎ.శ్రీనివాసరావ ు,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో భాస్కర్,జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిర్యానీ కోసం వెళ్లిన వారికి బిగ్ షాక్...

## - కుళ్ళిన చికెన్‌తో వడ్డింపు -- మన్నెగూడ శుచి రుచి హోటల్‌లో కలకలం






**తుర్కయంజాల్, మార్చి 25 (ప్రజాదర్బార్)**రుచికరమైన బిర్యానీ తినాలన్న ఆశతో వెళ్లిన కస్టమర్లకు మన్నెగూడలో ఘోర అనుభవం ఎదురైంది. ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్ డివిజన్‌లో ఉన్న శుచి రుచి హోటల్‌లో కుళ్ళిన చికెన్‌తో బిర్యానీ వడ్డించిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.బుధవారం ఈ హోటల్‌కు వచ్చిన పలువురు కస్టమర్లు బిర్యానీ ఆర్డర్ చేసి భోజనం ప్రారంభించిన కొద్దిసేపటికే చికెన్ నుంచి దుర్వాసన రావడం గమనించారు. అనుమానం వచ్చిన వారు వెంటనే హోటల్ సిబ్బందిని ప్రశ్నించగా, సరైన సమాధానం రాకపోవడంతో వాగ్వాదం చెలరేగింది.ఈ పరిణామంతో ఇతర కస్టమర్లు, స్థానికులు అప్రమత్తమై శానిటేషన్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా సంచలన విషయాలు బయట పడ్డాయి. ఫ్రిడ్జ్‌లో కుళ్ళిన చికెన్ -- అదే బిర్యానీలో వినియోగం!తనిఖీల సమయంలో హోటల్ ఫ్రిడ్జ్‌లో కుళ్ళిపోయిన చికెన్ నిల్వ ఉంచినట్లు అధికారులు గుర్తించారు. అదే మాంసాన్ని వంటలో వినియోగిస్తున్నట్టు నిర్ధారించడంతో అక్కడ ఉద్రిక్తత మరింత పెరిగింది. ఈ విషయం తెలిసిన కస్టమర్లు, స్థానికులు ఆగ్రహంతో ఊగిపోయారు.డబ్బులు పెట్టి విషం తినాలా?" -- కస్టమర్ల ఆవేదనమంచి ఆహారం కోసం వస్తే, ఇలాంటి కుళ్ళిన భోజనం పెట్టడం అమానుషం.ఇది నిర్లక్ష్యం కాదు... ప్రజల ప్రాణాలతో ఆటఅంటూ కస్టమర్లు మండిపడ్డారు.అధికారులపై విమర్శలు...కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్.. తుర్కయంజాల్ డివిజన్‌లోని అన్ని హోటళ్లపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.అయితే ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నప్పటికీ ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమే ఇటువంటి సంఘటనలకు కారణమని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

## -అదనపు కలెక్టర్ భాస్కర్ రావు





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 25:** విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు హెచ్చరించారు.బుధవారం రామన్నపేట ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన,వైద్య సేవలపై సమగ్రంగా పరిశీలించారు.డాక్టర్లు,సిబ్బంది హాజరు రిజిస్టర్లను తనిఖీ చేసి సమయపాలన పాటించాలని ఆదేశించారు.రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పేషెంట్లు,గర్భిణీ స్త్రీలతో మాట్లాడి చికిత్స,సేవలపై వివరాలు తెలుసుకున్నారు.ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత లోపాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ శానిటేషన్ కాంట్రాక్టర్‌కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో పన్నుల వసూళ్లపై సమీక్ష నిర్వహించి, మార్చి నెలాఖరులోగా 100 శాతం వసూళ్లు పూర్తి చేయాలని సూచించారు.తర్వాత నర్సరీని సందర్శించి మొక్కల పెంపకం,సంరక్షణపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు.కార్యక్రమంలో ఎండిఓ రాములు,ఎంపీ ఓ రవూఫ్ అలీ,ఏపీవో వెంకన్న,బిల్ కలెక్టర్లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించాలి

## - నర్సింహులగూడెం గ్రామ సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య



**మునగాల, మార్చి 25(ప్రజాదర్బార్)**గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని నరసింహుల గూడెం సర్పంచ్ కొంచెం ఇందిరా నర్సయ్య అన్నారు. మునగాల మండల పరిధిలోని నర్సింహులు గూడెం గ్రామంలో సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య సహకారంతో వినూత్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం గ్రామంలో సుమారు ఐదు వందల మంది ప్రజలు ఆరోగ్య సేవలు సద్వినియోగం కోరారు. ఈ కార్యక్రమంలో గుండె వైద్య నిపుణులు వరప్రసాద్, న్యూరో పిజిషియన్ వైద్య నిపుణులు రిజ్వాన్, గ్యాస్ట్రో వైద్యనిపుణులు ఉదయ్ దంత వైద్య నిపుణులు ప్రవళిక, మేనేజ్మెంట్ నల్లగట్టు నగేష్, ఉప సర్పంచ్ సీతారాములు మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, కొండారెడ్డి, సీపీఎం నాయకులు సోమపంగు నర్సయ్య, మారం వెంకటరెడ్డి, సోమపంగు గణేష్ డివైఎఫ్ఐ నాయకులు సత్యనారాయణ, ఖాశీం, ఆలీ, మధార్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ వినతి



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 25:** మున్సిపల్ ఎన్నికలు పూర్తై 45 రోజులు గడిచినా సమావేశం నిర్వహించకపోవడంతో వెంటనే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ పట్టణ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు
.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పార్టీ కౌన్సిలర్లు,నాయకులు కలిసి ఏఓకు వినతిపత్రం అందజేశారు.కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు వార్డు సమస్యలను సమావేశంలో ప్రస్తావించే అవకాశం కల్పించాలని కోరారు.అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల రుణాల విషయంలో అవకత వకలు జరిగాయని ఆరోపిస్తూ,బ్యాంకు సిబ్బంది, మెప్మా అధికారులు ,
ఆర్పీలపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏవి కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ లు చెన్న స్వాతి మహేష్,నాకోటి నగేష్,చీమల రాజు,ఏలే భువనేశ్వరి శివ,నాయకులు తాడూరి బిక్షపతి,తాడెం రాజశేఖర్,నువ్వుల సుధాకర్,సుభాష్,సైదులు,మధు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా చిన్న, సన్నకారు రైతులు, చిరు వ్యాపారులకు ఆర్థిక సహాయం అందించాలి

**- జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా**
**- బుధవారం జరిగిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్**




**(ప్రజాదర్బార్/మహబూబునగర్)**గ్రామీణ ప్రాంతాలలోని చిన్న రైతులు, చిరు వ్యాపారులు, ఆర్థికంగా వెనుకబడిన వారికి సహకార కేంద్ర బ్యాంక్ ద్వారా రుణాలు అందేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఇన్చార్జి చైర్మన్, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఇన్చార్జి సీఈవో రవికాంత్ రెడ్డి గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు నిర్వహించిన లావాదేవీలు రుణాలు డిపాజిట్లు అప్పుల రికవరీ రుణగ్రస్తుల వివరాలను సభ్యులకు వివరించారు. మార్చి 25వ తేదీ నాటికి బ్యాంకు యొక్క డిపాజిట్లు దాదా పు 99 కోట్లకు చేరుకున్నాయని, 753 కోట్ల రూపాయల స్వల్పకాలిక వ్యవసాయ రుణాలు, 1393 కోట్ల దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలు, వ్యవసాయేతర రుణాల ద్వారా వివిధ ప్రయోజనాలకు గాను రైతులకు వినియోగదారులకు అందించినట్లు తెలిపారు. అలాగే రుణ వసూళ్ల లోను ప్రగతిని కనబరుస్తూ నిరార్ధక ఆస్తులను 2.86 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. ఆర్బిఐ అనుమతితో త్వరలోనే బ్యాంకు వినియోగదారులందరికీ యుపీఐ సేవలు అలాగే 14 నూతన బ్రాంచ్ సేవలను అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. అలాగే సొసైటీలలో ఉన్న మొండి బకాయిలు అండ్ ఇన్ బ్యాలెన్స్ (అసమతుల్యత) పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 31 మార్చి 2026 నాటికి 2500 కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలు లక్ష్యంగా నిర్ణయించుకొని ముందుకు సాగుతున్నామని, అందులో భాగంగా 23.03.2026 నాటికి 200400 కోట్ల ధర్నా వారు సాధించినట్లు తెలియజేస్తూ హర్షణ వ్యక్తం చేశారు. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతులు, చిన్న వ్యాపారులకు రుణాలు అందించడం ద్వారా మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకు పథకాలు, రుణాలపై అవగాహన లేని ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించి చైతన్యం కల్పించాలని అన్నారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లింపులు చేసి పునరుద్ధరణలు పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, పాడి పరిశ్రమ నిర్వహిస్తున్న వారికి కూడా రుణాలు విస్తరించాలని, వీరు మంచి రిపేట్ మెంట్ సామర్థ్యం కలిగిన వర్గం అని పేర్కొన్నారు. అలాగే డిపాజిటర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని వర్గాలకు రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రుణాల రికవరీ, వడ్డీ చెల్లింపుల సమస్యలు ఉన్నచోట అధికారులు స్వయంగా గ్రామాలకు వెళ్లి సమస్యల కారణాలు తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిసిసిబి కి ఎన్నికైన పాలకమండలి లేకపోవడంతో



నియమించబడ్డ సభ్యులు, అధికారులు ఆర్బిఐ నాబార్డ్ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఎలాంటి కొత్త నిర్ణయాలు తీసుకోరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యమైన నిర్ణయాల విషయంలో ముందుగా తనను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. సాధారణ బ్యాంకింగ్ కార్యకలాపాలు యధావిధిగా కొనసాగించవచ్చని తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లను అధిగమించి ఆర్బిఐ నిబంధనల ప్రకారమే పనిచేయాలని అధికారులకు సూచించారు. బ్యాంకు కార్యకలాపాలలో పారదర్శకత సమర్థత పెంపు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, సభ్యుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకు పాలసీలు, బ్యాంకు పనితీరు ,ఆర్థిక పరిస్థితులు, ఆర్బిఐ, నాబార్డు మార్గదర్శకాలు, ఇతర చట్టబద్ధ నిబంధనలు సభ్యులకు అందిస్తున్న సేవలు అలాగే భవిష్యత్ కార్యాచరణ పై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో డిసిసిబి బ్యాంక్ సీఈవో రవికాంత్ రెడ్డి, తెలంగాణ కో-ఆపరేటివ్ ఎఫెక్ట్స్ బ్యాంక్ డిజిఎం బి. బాలు, నాబార్డ్ డిడిఎం షణ్ముఖ చారి, డి సి ఓ కృష్ణ, బ్యాంకు అధికారులు, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పి ఐ సి ఆడిటర్లు, సీనియర్ ఇన్స్పెక్టర్లు, అలాగే ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వాణిజ్య సంస్థల్లో పౌరసరఫరాల శాఖ అధికారుల తనిఖీ

**- 11 డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం, 8 కేసులు నమోదు**



(ప్రజాదర్బార్/మహబూబునగర్)పౌరసరఫరాల అధికారుల బృందం బుధవారం జిల్లా కేంద్రం లోని వాణిజ్య సంస్థల్లో తనిఖీలు నిర్వహించారు. వాణిజ్యపరంగా వినియోగిస్తున్న 11 డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం చేసుకొని 8 కేసులు నమోదు చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి జి శ్రీనివాస్ తెలిపారు.

## గురుకుల ప్రవేశ పరీక్షలో వెల్లంకి పాఠశాలకు ఘన ఫలితాలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 25:** తెలంగాణ గురుకుల సెట్--2026లో యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు. 5వ తరగతి ప్రవేశ పరీక్షకు హాజరైన 10 మంది విద్యార్థులు తొలి విడతలోనే వివిధ గురుకుల పాఠశాలల్లో సీట్లు దక్కించుకున్నారు. విద్యార్థులను గ్రామ సర్పంచ్ ఇడెం రాధ శ్రీనివాస్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పులగం సులోచన అభినందించారు. ఉచిత స్టడీ మెటీరియల్ అందించిన విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్,కోఆర్డినేటర్ నకిరేకంటి సతీష్ సేవలను ప్రశంసించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు,విద్యా వాలంటీర్లను ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి అభినందించారు.

# అక్రమ ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**- జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం లో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా**
**- బుధవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం**

**(ప్రజాదర్బార్ /మహబూబునగర్)**జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుశుబుగుప్త ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించి, ఇసుక బుకింగ్, సరఫరా, ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించి ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మండలాల వారీగా ఇసుక వాహనం ద్వారా ఇసుక బుకింగ్, కూపన్లు ఆన్లైన్, అప్ లైన్ లో జారీ సరఫరా పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి నుండి 100% మన ఇసుక వాహనం ద్వారా ఆన్ లైన్ ద్వారా మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించారు. గతంలో తనిఖీ కమిటీ గుర్తించిన 16 రిచ్ లలో భాగంగా రెండు మాత్రమే ఇసుక బుకింగ్ కు నడపబడుతున్నట్లు అధికారులు వివరించారు. ఇందులో అడ్డాకుల మండలం కన్మనూరు, మూసాపేట మండలం పోల్కంపల్లి లో ఇసుక రీచ్ ల నుండి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక బుకింగ్ సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. 14 ఇసుక రీచ్ లను ఆన్లైన్ బుకింగ్ ద్వారా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు మండల స్థాయిలో తహసిల్దార్ లు, పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. తనిఖీలలో అక్రమ ఇసుక రవాణా స్వాధీనం, ఇసుక డంపుల వివరాలు, అక్రమ రవాణాలో పట్టుబడ్డ లారీలు, ట్రాక్టర్లు, అలాగే అక్రమ ఇసుక తవ్వకాలపై విధించిన జరిమానాలపై సమగ్ర సమాచారం ఇసుక వాట్సాప్ గ్రూప్ లో వివరాలు పోస్ట్ చేయాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఇంకా పై అన్ని ఇసుక బుకింగ్ లు తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారానే జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చేసారి నిర్వహించే జిల్లా స్థాయి ఇసుక సమీక్ష సమావేశానికి ప్రతి తహసిల్దార్ తమ మండలాలలో జరిగిన ఆన్ లైన్, ఆఫ్ లైన్ బుకింగ్ ల వివరాలు, అక్రమ ఇసుక తవ్వకాలపై తీసుకున్న చర్యలు, స్వాధీనం చేసిన వాహనాల వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మీడియా లో ఇసుకపై వచ్చిన నెగటివ్ వార్తలపై పరిశీలించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సంబంధిత



తహసిల్దార్లు, పోలీసు ఇనోస్పెక్షన్ టీం లు, వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్య ఆత్మక ఇసుక రీచ్ లలో సీసీటీవీ కెమెరాలను పెట్టాలని, నిఘాను మరింత కట్టుదిట్టం చేయాలని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు కావలసిన ఇసుకను, తహసిల్దార్లు వారి మండలాలలో ఎన్ని ఇండ్లు ఉన్నాయి, వాటికి ఎంత ఇసుక కావాలి, అనే సరైన సమాచారం తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. దానికి అనుగుణంగా ఇసుక అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఇసుక బుకింగ్, సరఫరా పై ఫిర్యాదుల సెల్ ఏర్పాటు చేయాలని, వచ్చే ఫిర్యాదులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని, అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి స్థానిక సంస్థల యదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే.ఎల్. బి హరిప్రియ, తలనపు ఎస్పీ ఎన్. బి. రత్నం, జడ్పీ సీఈవో వెంకటరెడ్డి, ఆర్డిఓ నవీన్, జిల్లా మైన్స్ శాఖ సహాయ సంచాలకులు గోవిందరాజులు, అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 25:** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని 22, 23వ వార్డుల కౌన్సిలర్లు బర్రె పూజిత జహాంగీర్,జాలిగం విఘ్నేష్ సూచించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పనిచేయని బోర్లను తక్షణమే ఫ్లషింగ్ చేసి మోటార్లు అమర్చాలని కోరారు. నీటి సరఫరా సజావుగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పట్టణంలోని వీధిదీపాల మరమ్మతులు,నిర్వహణపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి,అత్యవసర సమస్యలను అజెండాలో చేర్చాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బర్రె నరేందర్,ఐలాపురం బాబు,కరకాల రమేష్,క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ కొరత కాదు.. క్రెడిట్ విధానం మార్పే అసలు కారణం!

**హైదరాబాద్ ప్రజాదర్బార్ మార్చి 25** :తెలుగు రాష్ట్రాల్లో గత రెండు రోజులుగా పెట్రోల్ బంకుల వద్ద భారీగా రద్దీ కనిపిస్తోంది. చాలా చోట్ల వాహనదారులు కిలోమీటర్ల మేర క్యూల్లో నిలబడి ఇంధనం కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఈ పరిస్థితికి అసలు కారణం చమురు కొరత కాదని,ఆయిల్ కంపెనీలు తమ క్రెడిట్ విధానాన్ని మార్చడమేనని అధికారులు మరియు రంగ నిపుణులు చెబుతున్నారు. గతంలో పెట్రోల్ బంక్ డీలర్లు ఆయిల్ కంపెనీల నుంచి అప్పు విధానంలో ఇంధనం తీసుకునే అవకాశం ఉండేది. కానీ ఇటీవల ఆయిల్ కంపెనీలు కొత్త విధానాన్ని అమలు చేస్తూ,ముందుగా డబ్బులు చెల్లిస్తేనే ట్యాంకర్లు పంపే విధానాన్ని తీసుకువచ్చాయి. దీంతో కొంతమంది డీలర్లు తక్షణం పెద్ద మొత్తంలో డబ్బులు సమకూర్చలేక,స్టాక్ తెప్పించడంలో ఆలస్యం జరుగుతోంది. ఈ మార్పు గురించి పూర్తి సమాచారం తెలియని ప్రజలు,పశ్చిమాసియాలో జరుగుతున్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఇంధన సరఫరా ఆగిపోతుందనే భయంతో ముందుగానే ఎక్కువగా పెట్రోల్ నిల్వ చేసుకుంటున్నారు. ఫలితంగా కొన్ని ప్రాంతాల్లో కృత్రిమ కొరత ఏర్పడి,సాధారణ



వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. అధికారులు మాత్రం రాష్ట్రాల్లో పెట్రోల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని,ఎలాంటి కొరత లేదని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా అవసరమైనంత మాత్రమే ఇంధనం తీసుకోవాలని సూచిస్తున్నారు.

# సామాజిక న్యాయమే కాంగ్రెస్ ధ్యేయం

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి**


**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 25:** సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ ఉర్ రెహమాన్ చిస్తి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గ సభ్యులు,కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సముచిత న్యాయం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమని అన్నారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికలు,పార్టీ పదవుల్లో దళిత,మైనారిటీ వర్గాలకు ప్రాధాన్యత కల్పించడం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కృషి ఫలితమని తెలిపారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే శక్తులను ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు .అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతనంగా ఎన్నికైన నాయకులు




,కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బట్టు రాంచంద్రయ్య,బాబురావు,హరిప్రసాద్,మజహర్,ఆబెద్,చుక్క స్వామి,షఫీక్ అహ్మద్,బబ్లు,జహంగీర్,అక్తర్ బుర్హాన్, విగ్నేష్,బొంత నర్సింహా,ఈరపాక నర్సింహా,కొల్లూరి రాజు,పడిగెల ప్రదీప్,షరీఫ్ ,ఇబ్రహీం ,ముత్తు,రషీద్,శంకర్,యాదగిరి,అశోక్, అతహర్,గోపి,ప్రకాష్ ,ఇజాజ్,సమీర్,అఫ్రోజ్, ఇంతియాజ్,అజర్,పప్పు, ఇస్తియాక్,యునీస్ తదితరులు పాల్గొన్నారు.

# పి.యం. సూర్యగర్ యోజన ప్రచార రథం ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**- బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రారంభించిన కలెక్టర్**



**(ప్రజాదర్బార్ /మహబూబునగర్)**ప్రధానమంత్రి సూర్య ఘర్ మూర్తి బిజిలి యోజన ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా సౌరశక్తి వినియోగంపై ప్రజలలో అవగాహన అందించడం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇళ్ల పైకప్పులపై సోలార్ పలకలను ఏర్పాటు చేసుకొని, అవసరమైన విద్యుత్తును స్వయంగా ఉత్పత్తి చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని, హరిత ఇంధన వినియోగాన్ని పెంచి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సోలార్ వ్యవస్థల ద్వారా ఇంటి అవసరాలకు మించి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును గ్రిడ్కు విక్రయించి అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎం. కె మనోహర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ కె భాస్కర్ లు పాల్గొన్నారు.

# ఇంధన కొరత లేదు.. వదంతులు నమ్మొద్దు

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్ ప్రజాదర్బార్ మార్చి 25**: రాష్ట్రంలో పెట్రోల్,డీజిల్,ఎల్పీజీ కొరత ఏ మాత్రం లేదని మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు వదంతులను నమ్మి గందరగోళానికి గురికావద్దని సూచించారు. శాసనసభ ప్రాంగణంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రతో కలిసి మీడియాతో మాట్లాడిన మంత్రి,రాష్ట్రంలో రానున్న మూడు నెలలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం డిమాండ్ కంటే సరఫరా ఎక్కువగా కొనసాగుతోందని పేర్కొన్నారు. పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న రద్దీ వదంతుల ప్రభావమేనని,ఎక్కడా నిజమైన కొరత లేదని వివరించారు. కొన్ని బంకులకు ట్యాంకర్లు ఆలస్యంగా చేరడంతో తాత్కాలికంగా 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తున్నాయని చెప్పారు. ఇండియన్ ఆయిల్,బీపీ ఎల్,హెచ్పీసీఎల్ సంస్థలు సరఫరాలను పెంచాయని ,అదనపు నిల్వలు కూడా ఉంచినట్లు తెలిపారు. కంటైనర్లలో ఇంధనం నిల్వ చేసుకోవడం చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఎల్పీజీ కూడా సమృద్ధిగా అందుబాటులో ఉందని,ప్రజలు వదంతులను నమ్మకుండా సాధారణంగా వినియోగించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 25:** భువనగిరి మండలంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. మనోహర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది,స్టోర్ రూమ్,బోధనశాలలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆయన,హాస్టల్‌లో పౌష్టికాహారం,వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరీక్షల ఒత్తిడిని తగ్గించేందుకు టెలి-మానస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సిబ్బందితో సమావేశమై విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని,వైద్య సిబ్బందికి సహకరించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ యాకయ్య,వార్డెన్ మాజాయిద్దీన్,వైద్యులు మురళీమోహన్,సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# భూబకాసురుల గుట్టురట్టు -- ఖాకీ అధికారి సహా 9 మంది అరెస్ట్

**కీసర, మార్చి 25 ప్రజాదర్బార్:**అమాయకుల భూములను నకిలీ పత్రాలతో కాజేయాలని కుట్ర పన్నిన భారీ భూకబ్జా ముఠాను కీసర పోలీసులు బుధవారం ఛేదించారు.ఈ ముఠాలో ఏఎస్ఐ స్థాయి పోలీసు అధికారి ఉండటం కలకలం రేపింది. మొత్తం తొమ్మిది మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఫిర్యాదులతో వెలుగులోకి కేసు,ఈ నెల 16, 17 తేదీల్లో కేశబోయిన రమాదేవి, మదాను మాధురి అనే మహిళలు తమ భూములు నకిలీ పత్రాలతో ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ అయినట్లు కీసర పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలతో లోతైన దర్యాప్తు చేపట్టారు.ముఠా మోసం పద్ధతి ఇదే,దర్యాప్తులో భూకబ్జా ముఠా కొత్త తరహా మోసాన్ని వెలికితీసింది.

ఖాళీగా ఉన్న లేదా యజమానులు అందుబాటులో లేని భూములను టార్గెట్ చేసి, ముందుగా అసలు యజమానుల వివరాలు సేకరిస్తారు.ఆపై వారు చనిపోయినట్లు నకిలీ డెత్ సర్టిఫికేట్లు తయారు చేసి, నకిలీ వారసులను సృష్టిస్తారు. గిఫ్ట్ సెటిల్‌మెంట్, సేల్ డీడ్‌ల పేరుతో భూములను తమ అనుచరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయిస్తారు.అరెస్ట్ అయిన నిందితులు రెండు వేర్వేరు కేసుల్లో (జతీ.సీశీ. 241/2026, 248/2026) పోలీసులు నిందితులను పట్టుకున్నారు.మొదటి కేసులో కనకాటి లింగయ్య గౌడ్ (ఏఎస్ఐ), ప్రవీణ్ రెడ్డి, మోడెమ్ సంపత్, కాంబ్లే దీపలను అరెస్ట్ చేశారు.రెండో కేసులో ఉప్పల వేణు, దొనపాటి వెంకట్ రెడ్డి, గుండిగ జ్యోతి, మదాను ఇన్నయ్యలను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి నకిలీ పత్రాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల హెచ్చరిక,భూముల కొనుగోలు సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్కాజిగిరి డిసిపి చ. శ్రీధర్ సూచించారు. పత్రాలను పూర్తిగా ధృవీకరించకుండా లావాదేవీలు చేయవద్దని హెచ్చరించారు.కేసును వేగంగా ఛేదించిన జవహర్‌నగర్ ఏసీపీ చక్రపాణి, కీసర సీఐ ఆంజనేయులు,ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి బృందాన్ని అభినందించారు.పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# అనాధాశ్రమంలో అన్నదానం

**మునగాల, మార్చి 25(ప్రజా దర్బార్)**మునగాల మండల కేంద్రానికి చెందిన బచ్చలకూర రాజీవ్ వీరమణి ల మొదటి కుమార్తె బచ్చలకూరి కనిష్క పుట్టినరోజు సందర్భంగా బుధవారం కోదాడ పట్టణంలోని శనిగల రాధాకృష్ణ మానసిక అనాధ ఆశ్రమంలో 60 మంది అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనిష్క తన తల్లిదండ్రులతో కలిసి కేక్ కట్ చేసి అనాధాశ్రమంలోని మానసిక వికలాంగులుగా ఉన్న అనాధలకు స్వీట్లు కేకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా కనిష్క తల్లిదండ్రులు మాట్లాడుతూ, తమ కూతురి పుట్టినరోజు వేడుకల్ని మానసిక వికలాంగులుగా ఉన్న అనాధాశ్రమంలోని అనాధల మధ్య జరుపుకోవడం తమకు సంతృప్తిగా ఉందని, గత రెండు సంవత్సరాలుగా తమ కూతురి పుట్టిన రోజు వేడుకల్ని అనాధాశ్రమం లోని సమాజానికి దూరంగా కుటుంబ



బాధ్యతలు బంధుత్వాలు తెలియని అనాధలకు అన్నదానం నిర్వహించడం ద్వారా తాము వారికి ఒక పూట కడుపు నింపడం తమకు ఎంతగానో మానసిక సంతృప్తిని అందించిందని ఆనందం వ్యక్తం చేశారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 25(ప్రజాదర్బార్)**తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ సోమల వెంకటేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ యశోద డాక్టర్ రుచిరా రెడ్డి లు మాట్లాడుతూ ఈ క్యాంపులో ప్రత్యేక వైద్య నిపుణులు, వివిధ అనారోగ్య సమస్యలు జనరల్ మెడిసిన్, స్త్రీలు, ఎముకల, కంటి, పిల్లల, డెంటల్ సర్జన్లచే మండల పరిధిలోని 125 మంది అనారోగ్య వ్యక్తులకు పరీక్షలు చేసి చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, సిహెచ్ఓ రాజయ్య ,పి హెచ్ ఎన్ బిస్మిల్లాబి, హెచ్డి దయామని ,ఎం పి హెచ్ ఎ జానీ పాషా, సునీల్



కుమార్ కరీంబి ఏఎన్ఎం సుహాసిని, ఫార్మసిస్ట్ సిద్దేశ్వర్ ,అంజలి, ఉమారాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి, 25 మార్చి, (ప్రజా దర్బార్ ప్రతినిధి)** :కామారెడ్డి జిల్లా, బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రాజీవ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఖూఎజ)ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించి సేవల నిర్వహణపై తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, రోగులకు అందుతున్న సౌకర్యాలు, హాజరు రిజిస్టర్లు తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రిలో శుభ్రత, వైద్య సిబ్బంది సమయపాలన, రోగుల పట్ల వ్యవహార శైలి వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారించారు.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవా లని సూచించారు.అదేవిధంగా, ప్రజలకు అందుబా టులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలను సమర్థవంతంగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు



నిర్వహించాలని ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో వైద్యాధికారి సాయి ఈశ్వరి, సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఇబ్బందులకు చెక్

## -లెండిగూడ ఏటవాలు వంతెనను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరిత

**జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, మార్చ్ 25:** మండలంలోని గౌరీ కోలాం గూడ గ్రామపంచాయతీకి వెళ్లే ప్రధాన రహదారిపై లెండిగూడ సమీపంలో ఉన్న లో లెవల్ ఏటవాలు వంతెనను జిల్లా కలెక్టర్ హరిత ప్రత్యక్షంగా పరిశీలించారు.వంతెన పరిస్థితి,ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో వరద నీరు వంతెనపై నుంచి ప్రవహించడం వల్ల గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని ఎంపిడివో సుధాకర్ రెడ్డి కలెక్టర్‌కు వివరించారు. ఈ సమస్య కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆమె దృష్టికి తీసుకువచ్చారు.



దీనిపై స్పందించిన కలెక్టర్ హరిత, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలు లేదా ఇతర ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజల భద్రత,సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపివో భూక్యా శశికుమార్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# జండాగూడలో గాలి కుంటు నియంత్రణకు భారీ టీకా శిబిరం

## - 356 పశువులకు రక్షణ

**జైనూర్,ప్రజాదర్బార్ న్యూస్, మార్చ్ 25**: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని జండాగూడ గ్రామంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణకు సంబంధించి ప్రత్యేక టీకా శిబిరం నిర్వహించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ చేపట్టిన ఈ కార్యక్రమంలో మొత్తం 356 పశువులకు టీకాలు వేశారు.మండల పశువైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో వెటర్నరీ అసిస్టెంట్ ఆర్. సికిందర్ కీలకంగా పాల్గొని టీకాలు అందించారు. గ్రామ సర్పంచ్ చందన్ షావు ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు పశువుల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గాలి కుంటు వంటి వ్యాధులు



పశువుల ఆరోగ్యానికి ముప్పు కలిగించే అవకాశముందని వాటి నివారణకు సమయానికి టీకాలు వేయడం అత్యంత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ప్రకాష్,రాజన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆగర్‌గూడలో రెండో గ్రామసభ... అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చ

**పెంచికల్‌పేట, మార్చి 25, ప్రజాదర్బార్** : మండలంలోని ఆగర్‌గూడ గ్రామంలో బుధవారం ఉత్సాహంగా రెండో గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ అల్లూరి రాజేశ్వరి రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై కీలక చర్చలు జరిగాయి.సభలో మొదట గత గ్రామసభలో తీసుకున్న నిర్ణయాలు, పూర్తయిన అభివృద్ధి పనుల పురోగతిని సర్పంచ్ వివరించారు. గ్రామస్తులు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, గ్రామ పారిశుధ్యం వంటి సమస్యలపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటమే తమ లక్ష్యమని సర్పంచ్ రాజేశ్వరి రాజు పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఇసుక దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు: కలెక్టర్ హరిత హెచ్చరిక

**జైనూర్,కెరమెరి,ప్రజా దర్బార్ న్యూస్,మార్చ్ 25**:జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను ఇతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హరిత స్పష్టం చేశారు.బుధవారం కెరమెరి మండలంలోని అనార్‌పల్లి ఎక్స్ రోడ్డు వద్ద భారీగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను కలెక్టర్ స్వయంగా ఆపి తనిఖీ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్ల వద్ద ఉన్న రసీదులను పరిశీలిస్తూ ఇసుక ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వెంటనే ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, జైనూర్ మరియు కెరమెరి తహసీల్దారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి, రసీదులపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ఆదేశించారు. అనుమతి లేకుండా ఇసుకను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం




ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం ఇసుకను పూర్తిగా ఉచితంగా అందిస్తోందని, ఈ సదుపాయాన్ని దుర్వినియోగం చేస్తే సంబంధిత ట్రాక్టర్ యజమానులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

**బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్.**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శుభం కన్వెన్షన్ లో బాన్సువాడ పట్టణ వాస్తవ్యులు నాగులగామ వెంకన్న గుప్తా కుమారుడు రతీష్ వివాహ నిచ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే వధూవరులు రతీష్ వర్ష ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. అనంతరం బాన్సువాడ నియోజవర్గం బీర్కూర్ మండల కేంద్రంలోని దత్తు పటేల్ ఫంక్షన్ హాల్ లో పర్సమేత్రి బుచ్చిగోండా కుమారుడు మహేందర్ వివాహానికి హాజరై నూతన వధూవరులు మహేందర్ ప్రియాంక ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పోచారం భాస్కర్ రెడ్డి.

ఈ కార్యక్రమంలో నాగుల గామ నిఖిల్ గుప్తా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సర్పంచ్ల ఫోరం ప్రచార కార్యదర్శిగా భూక్యా రాజారామ్ నాయక్



**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 25(ప్రజాదర్బార్)** యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల ఫోరమ్ ప్రచార కార్యదర్శి గా తుర్కపల్లి మండలం చోక్ల తండా కు చెందిన భూక్య రాజారామ్ నాయక్(చోక్ల తండా సర్పంచ్) జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమితులైనారు. ఈ సందర్భంగా ఆయన తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కు సర్పంచ్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు సౌధని భూమన్నకు సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అనునిత్యం సర్పంచ్ల సమస్యలపై పరిష్కారానికి కృషీ చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.....

# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్

**పెంచికల్ పేట్,మార్చి 25, ప్రజాదర్బార్ :** కొండపల్లి గ్రామపంచాయతీలో చాలా కాలంగా రోడ్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో బురద, గుంటల వల్ల తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన సర్పంచ్ రుక్మబాయి గణపతి వెంటనే చర్యలు తీసుకుని, సీసీ రోడ్ల నిర్మాణానికి కొబ్బరి కాయ కొట్టి, భూమి పూజ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ నాణ్యమైన పనులు జరిగేలా స్వయంగా పర్యవేక్షణ చేస్తానని తెలిపారు. మున్ముందు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీ,



నాయకులు అన్నం గణపతి, పళ్ళెం పురుషోత్తం, పరదేశి, అశోక్, నారాయణ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

## -పవార్ పితా నాయక్

**జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్ మార్చ్ 25** గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా లంబాడా నాయకుడు పవార్ పితా నాయక్‌ను జైనూర్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు గిరిజన నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా పవార్ పితా నాయక్ మాట్లాడుతూ శ్రీ సంత సేవాలాల్ మహారాజ్, టాను నాయక్ విగ్రహాలను హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు .గిరిజనులకు న్యాయం చేయకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గిరిజన హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, లంబాడా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కదంతొక్కిన కలం కార్మికులు ఐఅండ్ పీఆర్ కమీషనరేట్ ముట్టడి

## -జర్నలిస్టుల ర్యాలీ, ధర్నాతో దద్దరిల్లిన సమాచార భవన్



**హైదరాబాద్, ప్రజాదర్బార్, మార్చి 25:** జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా, నిధులు కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతంఇవ్వలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా



పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడు జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులుఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.

## నెక్కొండను ప్రత్యేక నియోజకవర్గంగా ప్రకటించాలి



**నెక్కొండ(ప్రజాదర్బార్)మార్చి25:** నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా నెక్కొండ మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని పంచాయతీ రాజ్ మాజీ ట్రిబ్యునల్ సభ్యుడు గటిక అజయ్ కుమార్ కోరారు. బుధవారం నెక్కొండలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొత్త నియోజకవర్గ ఏర్పాటుతో పాలన ప్రజలకు చేరువ కావడమే కాకుండా ప్రాంతీయ అసమానతలు తొలగి అభివృద్ధి వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. సాగునీరు, విద్య, వైద్యం, రహదారుల వంటి మౌలిక వసతులు మెరుగుపడతాయని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగు తుందని, మహిళా సంఘాల బలోపేతంతో పాటు సామాజిక అభివృద్ధి సాధ్యమని వివరించారు.

## దుగ్గొండి నూతన తహసీల్దార్ గా ముస్కు సమ్మక్క




**దుగ్గొండి(ప్రజాదర్బార్)మార్చి 25:** దుగ్గొండి మండల నూతన తహసీల్దార్ గా ముస్కు సమ్మక్క బాధ్యతలు స్వీకరించారు. సమ్మక్క గతం లో హన్మకొండ కలెక్టరేట్ లో విధులు నిర్వహించారు. ఇటీవల జరిగిన తహసీల్దార్ ల బదిలీల ప్రక్రియ లో భాగంగా దుగ్గొండి తహసీల్దార్ గా నియమితులయ్యారు.

## బాన్సువాడ మున్సిపాలిటీ తై బజార్ వేలం పాట

**బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బర్.** బాన్సువాడ మున్సిపాలిటీ 2026 – 27 సంవత్సరానికి సంబంధించిన తైబజార్ వేలం పాటను మున్సిపాలిటీ. కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ కాసుల విజయ అధ్యక్షతన కమిషనర్ బీ. శ్రీహరి రాజు నిర్వహించారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది గాను రూ 2 లక్షల 13 వేలు మాత్రమే పెరిగింది. తైబజార్ వేలం పాటలో పాల్గొనే అభ్యర్థులు ముందే కుమ్మక్కై ఇలా తక్కువకు వేలం పాటను పాడినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. గత సంవత్సరం రోజు వారి సంత రూ.902000 వేలకు పాట పాడగా, ప్రస్తుతం ఈ ఏడాది రూ.9,10,000 వేలకు లింగాల ప్రీతం రెడ్డి దక్కించుకున్నారు. వారపు సంత గత సంవత్సరం రూ 12,31,000 రూపాయిలు పాడగా, ప్రస్తుతం రూ.12 లక్షల 51 వేలకు నాటకర్ రాజేశ్ దక్కించుకున్నాడు. మేకలు, గొర్రెల సంతకు గత సంవత్సరం రూ. 46,26,000 పాట పాడగా, ప్రస్తుతం రూ.48,10,000 వేలకు షేక్ ఖదీర్ పాషా దక్కించుకున్నారు. పశువుల సంత గత ఏడాది రూ.20 వేలు పాడగా ప్రస్తుతం పోటీలో ఒక్కరే పాల్గొనడంతో రూ.21 వేలకు లింగాల ప్రితం రెడ్డి దక్కించుకున్నారు. గత సంవత్సరానికి రోజువారి, వారపు, పశువుల, మేకల, గొర్రెల సంత అన్ని కల్పి రూ. 67,79,000 ఆదాయం రాగ,




ప్రస్తుత ఈ సంవత్సరానికి సుమారు వారపు సంత, రోజు వారి సంత, మేకల గొర్రెల సంత, పశువుల సంత మొత్తం 69,92,000 వేలు మున్సిపల్ కు ఆదాయం వస్తోంది. మల్టీ జనరల్, చిల్డ్రన్ పార్క్ వేలం పాట వాయిదా వేయడం జరిగింది. పాలకవర్గంతో చర్చించి అనంతరం వేలం పాట నిర్వహించనున్నట్టు కమిషనర్ తెలిపారు. మున్సిపాలిటీ నిర్ణయించిన ధరల దాఖల చిట్టి ప్రకారం వసూలు చేయాలన్నారు. అధిక ధర వసూలు చేస్తే మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేష్మ, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వినయ్ కుమార్, బిల్ కలెక్టర్ మక్సుద్, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిరసన కార్యక్రమం ..




**బూర్గంపాడు ప్రజాదర్బార్ మార్చి 25** ఐటిసి పిఎస్పి డి అడ్మిన్ బ్లాక్ ముందు కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. దీనికి గల కారణం 14వ వేతన ఒప్పందం జరుగుతున్న సందర్భంగా 13వ వేతన ఒప్పందంలో పెండింగ్ సమస్యలను వెంటనే పూర్తి చేయాలని 14వ వేతన ఒప్పందం ఆర్ యు వారు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 22 వేల రూపాయలు వేతనం తగ్గకుండా కచ్చితంగా తీసుకురావాలని మరియు వారు గతంలోనే చెప్పిన విధంగా లాంగ్ సిక్ అయిన కార్మికులకు డిపెండెంట్ ఉద్యోగ అవకాశం కల్పించాలని , గత వేతన ఒప్పందంలో రాసిన విధంగా నూతన క్వార్టర్స్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, షటిల్ కోర్టు నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని , కార్మికులకు ఎటువంటి ఆంక్షలు లేకుండా 100% అన్ లిమిటెడ్ మెడికల్ సదుపాయం కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీతో చేయాలని, బైక్ స్టాండ్ నిర్మాణం ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా మంచి బైక్ స్టాండ్ నిర్మాణం చేపట్టాలని జేఏసీ కార్మిక నాయకులు భారీ ఎత్తున యావన్మంది కార్మికులతో అడ్మిన్ బ్లాక్ ముందు భారీ ఫ్లెక్సీ తో పెద్ద ఎత్తున నినాదాలు చేపడుతూ యావన్మంది కార్మికుల తరపున కార్మికులకు మంచి వేతన ఒప్పందం చేయాలని భారీ ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు. కాంట్రాక్టర్ వర్కర్ జేఏసీ నిరాహారదీక్ష కు సంఘీభావం తెలపిన జెఏసి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జేఏసీ నాయకులు : శంకర్ రెడ్డి, సింగమనేని ప్రసాద్, వెంకటేశ్వర్లు, సిఐటియుసి అశోక్ రెడ్డి , సాబీర్, అజీమ్, తన్నేరు వెంకటేశ్వర్లు, పి నరసింహ రావు , హరినాథ్, సోము శ్రీనివాసరెడ్డి, స్వామి గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు



## శ్రీరామనవమి,పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు

### - ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 25 ప్రజా దర్బార్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం మిథిలా స్టేడియంలో ఈ నెల 27వ తారీకున జరగనున్న రామనవమి,28 తేదీన జరగనున్న శ్రీరామ పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమి పట్టాభిషేకం ఉత్సవా లను పురస్కరించుకొని భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికా రులతో సమీక్షా సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉత్సవాలకు భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. సెక్టార్ల వారీగా ఇన్చార్జ్ అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమ త్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా చర్యలు



చేప ట్టాలని సూచించారు .ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ విషయంలో పటిష్టమైన ప్రణా ళికతో ముందుకెళ్లాలని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారు లకు పలు సూచనలు చేసారు. సుమారుగా 2000 మంది పోలీసులతో పకడ్బం దీగా బందోబస్తు ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలియజేసారు. భక్తుల కొరకు పార్కింగ్ స్థలాలు,లడ్డూ కౌంటర్లు,సెక్టార్ల వివరా లను తెలియజేస్తూ జిల్లా పోలీసుల తర పున ప్రత్యేకంగా ఒకూ= కోడ్ ను,అదేవి దంగా ఆన్లైన్ లింకు ( ష్ట్రజూం:/ /త్ఖుఝఖుఝు ఎఱ.4 ంఱస్త్రఞ్ఱు ఱ.ఊశీఎ/ ) ను రూపొందించడం జరిగిందని తెలిపారు. కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్ సమీక్ష..

### - లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం కావాలి

**బూర్గంపాడు ప్రజాదర్బార్ మార్చి 25** బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజార గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్ పరిశీలించారు. పోస్ట్ ఫాక్టో వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నిర్మాణ పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులను బిల్లులు పడుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎల్–3 లబ్ధిదారులతో చర్చించి త్వరలోనే బిల్లులు మంజూరు అవుతాయని వారికి ధైర్యం చెప్పారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులను




ఆదేశించారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జమలారెడ్డిని కలిసి గృహ నిర్మాణాల ప్రగతి ప్రణాళికపై చర్చించారు. నిర్మాణ పనులు పూర్తి దశలో ఉన్న లబ్ధిదారులు గృహప్రవేశాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

## జియో స్పెషల్ టెక్నాలజీ ప్రజల దైనందిన జీవితంలో భాగం...

### - ప్రొఫెసర్ శివ ప్రతాప్

**కామారెడ్డి జిల్లా దోమకొండ ,మార్చి 25(ప్రజా దర్బార్ )** జియో స్పెషల్ టెక్నాలజీ ప్రజల దైనందిన జీవితంలో భోగం అవుతుందని ప్రొఫెసర్ శివప్రసాద్ అన్నారు . బుధవారం తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో జియో ఇన్ఫర్మేటిక్స్ విభాగంలో రెండో రోజు కార్యాశాల దిగ్విజయంగా నిర్వహించారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా యోగి వేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ శివ ప్రతాప్, జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా రిటైర్డ్ డైరెక్టర్ రామ్మూర్తి సోమ, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మి పావని విద్యార్థులకు గ్రామీణ ప్రాంతంలో జియో స్పెషల్ టెక్నాలజీని ఏ విధంగా వినియోగించాలో వివరించారు. ప్రొఫెసర్ శివ ప్రతాప్ మాట్లాడుతూ: ప్రస్తుతం ప్రకృతి మనకు అందించిన గ్రామీణ ప్రాంతాలలోనైన మరియు పట్టణ ప్రాంతాలలో నైన అడవిని, నీటిని, నేలను సంరక్షించుకోవాలని సంరక్షణలో జియో స్పెషల్ టెక్నాలజీని ఉపయోగించి వాటిని ఎలా కాపాడుకోవాలో విద్యార్థులకు వివరించారు. జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ రామ్మూర్తి సోమ విద్యార్థులకు జాగ్రఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా డిజిటల్ మార్కెటింగ్, నావిగేషన్ సిస్టం, గూగుల్



ఎర్త్ ట్రో, గూగుల్ మ్యాప్స్‌లో ప్రపంచమంతా విస్తృతంగా వ్యాపించిందని వీటిని వినియోగించే పద్ధతులను తెలియజేశారు. డాక్టర్ లక్ష్మి పావని విద్యార్థులకు గ్రామీణ ప్రాంతంలోని జాగ్రఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా గ్రామీణ ప్రాంతాలను ఏ విధంగా మ్యాపింగ్ చేయాలో , నూతన టూల్స్ లను విద్యార్థులకు ప్రాక్టికల్స్ ద్వారా అనుసంధాని వివరించారు . ఈ కార్యశాలలో ఎన్ ఆర్ ఎస్ సి మాజీ డైరెక్టర్ డాక్టర్ వి రాఘవస్వామి,సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా.ఆర్ సుధాకర్ గౌడ్, కార్యశాల కన్వీనర్ డా.టీ ప్రతిజ్ఞ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. ఎస్ నారాయణ గుప్తా, హెడ్ డిపార్ట్మెంట్ డాక్టర్ డి సబిత, వివిధ యూనివర్సిటీ విద్యార్థులు, రీసర్చ్ స్కాలర్స్ , తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండలో ఘనంగా బాలికా సాధికారత దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి జిల్లా దోమకొండ , మార్చి 25 ( ప్రజా దర్బార్ )** కామా రెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం బాలికా సాధికారిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తరగతుల వారిగా విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖన, పాటల పోటీలు నిర్వహించారు. సాధికారత సాధనలో బాలికల కోసం అనలౌతున్న సెల్ఫ్ డిఫెన్స్ (స్వీయ రక్షణ) కార్యక్రమాలు యోగా , కరాటే తరగతుల నిర్వహణ గురించి పలువురు వివరించారు. బాలికా విద్య అవశ్యకత, సాధికారత సాధన కోసం చేయాల్సిన కృషి ఉపాధ్యాయుల బృందం వివరించారు. కార్యక్రమానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ అధ్యక్షత వహించగా, బాలికల విద్యా సాధికారిత ఇంచార్జి ఉపాధ్యాయిని లక్ష్మీ పలు అంశాలు వివరించారు. నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సత్య లక్ష్మీ , సునంద స్నిమ్ మేరీ వసంత సుల్తానా ,రమణకుమారి, కల్పన ,వినోద, సెట్ పల్లి వెంకటేశ్వరశర్మ , ,సురేఖ, మస్రత్ పర్వీన్, విద్యార్థినులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com